జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి గురువారం 21 ఆగస్టు 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## విశాఖ ఉక్కుపై కుట్ర తగదు చంద్రబాబు

**రాష్ట్రం లో పరిపాలన పూర్తిగా గాలికి వదిలేశారు**

**ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదు**

**సూపర్ సిక్స్ అరకొరగా మొదలు పెట్టినా క్లారిటీ లేదు**

విజయనగరం

విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేస్తుంటే సీఎం చంద్రబాబు ఏం చేస్తున్నారని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. చంద్రబాబు పాలనపై బొత్స సత్యనారాయణ బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం లో పరిపాలన పూర్తి గా గాలికి వదిలేశారు. ఏ ఒక్క వర్గం సంతృప్తి గా లేదు. సూపర్ సిక్స్ అరకొరగా మొదలు పెట్టినా క్లారిటీ లేదు. తల్లికి వందనం పథకంలో ఏడు ఎనిమిది లక్షల మందికి కేంద్రం నుండి డబ్బులు రాలేదని అరకొరగా ఇచ్చారు. అన్న దాత సుఖీభవ అర్హులకు ఇవ్వలేదు. సాంకేతిక కారణం చెప్పి ఎగ్గొట్టారు.వితంతు పెన్షన్స్ ఇవ్వకుండా కారణాలు చెప్తున్నారు. అర్హులైన వికలాంగులకు పెన్షన్స్ - మిగతా3లో

# ఇంటికో పారిశ్రామిక వేత్త

- స్టార్టప్ లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- అమరావతితో పాటు ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 24 గంటల్లో రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లకు గిన్నిస్ వరల్డ్ రికార్డు
- టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను
- ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటీకి సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా




అమరావతి


'ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామిక వేత్త రావాల నేదే నా నినాదం. ఈ లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు పనిచేస్తాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదు చోట్ల ఇన్నోవేషన్ కేంద్రాలను హబ్ అండ్ స్పోక్ మోడల్ లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. బుధవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ - మిగతా3లో



## రెండేళ్లలో 9లక్షల ఇళ్ల నిర్మాణం

- మంత్రులు పార్థసారథి, నారాయణ
- "ఎంత మందికి ఇళ్లు కావాలనేదానిపై 15 రోజుల్లో సర్వే చేస్తాం
- ఎన్టీఆర్ హౌసింగ్ కింద గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు
- హౌసింగ్, టిడ్కో కలిపి 2లక్షల ఇళ్లు సంక్రాంతికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం
- పీఎంఏవై కింద మిగిలిన 5లక్షల ఇళ్లను రెండో ఏడాది పూర్తి చేసేలా చర్యలు చేపడతాం

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు





## లోక్‌సభ ముందుకు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు

- కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్
- ఆన్‌లైన్ గేమ్స్, ఈ-స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లు
- నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా

## 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి

- ఐరాస వేదికగా పాకిస్థాన్‌పై భారత్ ఫైర్
- మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉంది
- అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- '1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు





## నేను అరెస్టయితే పదవికి రాజీనామా చేశా

- 30 రోజులు జైల్లో ఉంటే పదవి రద్దుపై అమిత్‌షా
- క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేలా బిల్లు
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రతిపక్షాల వ్యతిరేకత

# ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు సర్వే

- నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహప్రవేశాలు
- గృహ నిర్మాణ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలి
- పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలి



అమరావతి

రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిళ్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధవారం సచివాలయంలో గహ నిర్మాణ శాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం.... రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, - మిగతా3లో




## 'స్త్రీ శక్తి' పథకం మహిళలకు ఆర్థిక భరోసా

- ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళల్లో ఆనందం
- బస్ స్టేషన్‌లో సీఎం చంద్రబాబుకు జేజేలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత

అమరావతి

స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. బుధవారం పండిట్ నెహ్రూ బస్టేషన్ లో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై మహిళల - మిగతా3లో



## లోక్‌సభ ముందుకు కీలక బిల్లు.. శశిథరూర్ కాంగ్రెస్ వ్యతిరేక బాణీ


- కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపై కూడా ఆయన పార్టీ అధిష్ఠానానికి భిన్నంగా వ్యాఖ్యలు
- 'ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన విషయం
- ఇందులో నాకు ఎలాంటి తప్పు కన్పించడం లేదు

## దిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి!

'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడి

## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు

- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారు
- "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ-షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు
- నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది
- తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు



# రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు



**ఇంటర్నెట్‌డెస్క్:** ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త బిల్లు తీసుకొస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ-షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు. నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది. కోర్టు తీర్పు వచ్చాకే ఓ వ్యక్తి నేరగాడిగా నిర్ధరణ అవుతుంది. అప్పటివరకు వారు నిందితులు మాత్రమే. కేవలం ఆరోపణల ఆధారంగానే మీరు ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించలేరు. కేంద్ర ఏజెన్సీలతో మోదీ-షా అరెస్టు చేయించినా వారు నేరస్థులు కాబోరు" అని పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన లోక్‌సభ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్‌లో స్పందిస్తూ ఈ బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను బైపాస్ చేసుకొని వెళు తోందన్నారు. "ప్రతిపక్షాల అనుమానాలు వాస్తవం అవుతున్నాయి. కేవలం 240 మంది ఎంపీలతోనే భాజపా రాజ్యాంగాన్ని మార్చేస్తోంది. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళుతోంది. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐతో కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకోవచ్చు. వారిపై నేరం రుజువు కాకపోయినా.. పదవుల నుంచి తప్పించవచ్చు" అని మంగళవారం అర్ధరాత్రి చేసిన పోస్టులో పేర్కొన్నారు. పార్టీ రాజ్యసభ నేత డెరెక్ ఒబ్రియాన్ కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. పార్లమెంట్ వ్యవస్థను అపహాస్యం చేసేలా మోదీ సర్కారు ప్రయత్నాలు చేస్తోందన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుందని వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# లోక్‌సభ ముందుకు కీలక బిల్లు..
# శశిథరూర్ కాంగ్రెస్ వ్యతిరేక బాణీ



**ఇంటర్నెట్‌డెస్క్:** గత కొంతకాలంగా కాంగ్రెస్ విధానాలతో విభేదిస్తున్నారు ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ తాజాగా తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపై కూడా ఆయన పార్టీ అధిష్ఠానానికి భిన్నంగా వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఈ బిల్లు క్రూరమైనద న్నారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమ న్నారు. అయితే, విపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడాన్ని శశిథరూర్ తప్పుబట్టారు. 'ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన విషయం. ఇందులో నాకు ఎలాంటి తప్పు కన్పించడం లేదు' అని ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు సెలక్ట్ కమిటీకి పంపే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై థరూర్ మాట్లాడుతూ.. అది ఎంతో మంచి విషయమన్నారు. అది మన ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు



**న్యూఢిల్లీ:** రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం మొదలయ్యింది. బుధవారం ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ తన నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ నామినేషన్ పత్రాలపై ఎన్డీఏ నేతలంతా సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతుగా సంతకాలు చేశారు. సీపీ రాధాకృష్ణన్ మద్దతుగా 20 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. దీనికి ముందు ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఎన్డీఏ పక్ష నేతలు సమావేశమయ్యారు. కాగా ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఎన్డీయే ఎంపీల సమావేశం జరగగా, ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని స్వయంగా ఎంపీలకు పరిచయం చేశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

# 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి




భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి వేదికగా దాయాది పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉందని, అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఘాటుగా విమర్శించింది. ఇరుదేశాల నడుమ సంఘర్షణ ప్రాంతాల్లో లైంగిక హింస బాధితులకు సహాయంపై జరిగిన చర్చలో పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ అనవసరంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో భారత్ ధీటుగా బదులిచ్చింది. భారత శాశ్వత ప్రతినిధి బృందం తరఫున ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ మాట్లాడుతూ.. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధ సమయంలో పాకిస్థాన్ సైన్యం మహిళలపై జరిపిన అఘాయిత్యాలను గుర్తుచేశారు. '1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు. దాదాపు నాలుగు లక్షల మంది మహిళలు వారి అరాచకాలకు బలయ్యారు' అని అన్నారు.

ఆనాటి దుర్మార్గపు ధోరణి నేటికీ పాకిస్థాన్‌లో శిక్షార్హమైన రీతిలో నిరాటంకంగా కొనసాగుతోందని ఎల్డోస్ ఆరోపించారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారే నేడు న్యాయం గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. వారి ద్వంద్వ నీతి, కపటత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయని పున్నూస్ ఎద్దేవా చేశారు. పాకిస్థాన్‌లో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, బాలికలపై కిడ్నాప్‌లు, బలవంతపు మత మార్పిడులు, లైంగిక హింస, గృహ హింస వంటివి నిరంతరం జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ విషయాలను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం నివేదికలే ధ్రువీకరిస్తున్నాయని ఎల్డోస్ చెప్పారు. బలూచిస్థాన్‌లో మహిళల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా 'ఔరత్ మార్చ్'లో పాల్గొన్న వారిని సైతం బలవంతంగా మాయం చేయడం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఘటనలను ఐరాస నివేదికలు ప్రస్తావించాయని ఎల్డోస్ పున్నూస్ సభ దృష్టికి తెచ్చారు. మానవ హక్కులపై కబుర్లు చెప్పే పాకిస్థాన్ ముందుగా ఆ దేశంలో మహిళలు, మైనారిటీల భద్రతపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# భారత్ విషయంలో అమెరికా తీరు అన్యాయం: రష్యా


**ఇంటర్నెట్‌డెస్క్:** తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్‌పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు. భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం భవిష్యత్తులోను కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీ సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. భారత్‌తో సంబంధాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థలను ఆ యుధంలా వాడుతోందని విమర్శించారు. వాస్తవానికి మిత్రుల ం ఎప్పుడూ ఆంక్షలు విధించరని వాషింగ్టన్‌ను దెప్పిపొడిచారు. రష్యా భవిష్యత్తులోను భారత్ అలాంటి చర్యలు తీసుకోదన్నారు. భారత్‌కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చమురు సరఫరా చేసేందుకు మాస్కో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందన్నారు. ప్రస్తుతం సగటున 5 శాతం డిస్కౌంట్‌తో భారత్ అవసరాల్లో 40శాతం సరఫరా చేస్తున్నామన్నారు. అమెరికా మార్కెట్లకు ఎగుమతి చేసేందుకు భారత్ ఇబ్బంది పడుతుంటే.. రష్యా మార్కెట్లు స్వాగతం పలుకుతాయని చెప్పారు. భారత్ ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో అండగా ఉండటానికి తమ దేశం కట్టుబడి ఉందని రోమన్ వెల్లడించారు. చిన్న, మాడ్యులర్ అణు రియాక్టర్లపై చర్చలు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. భారత్‌లో ఉత్పత్తులు చేయడానికి న్యూఢిల్లీకి సరైన భాగస్వామి రష్యానే అని పేర్కొన్నారు. గతంలో బ్రహ్మోస్ క్షిపణుల తయారీని గుర్తుచేశారు. శక్తిమంతమైన జెట్ ఇంజిన్ల తయారీపైనా పనిచేస్తున్నట్లు చెప్పారు. భారత్ తమకు చాలా ముఖ్యమైన దేశమని.. అందుకే అధ్యక్షుడు పుతిన్ స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు ప్రధాని మోదీతో మాట్లాడారన్నారు. సమస్యల పరిష్కారంపై బీజింగ్-న్యూఢిల్లీ కలిసి పని చేయడాన్ని స్వాగతించారు. చైనా మంత్రి వాంగ్‌యీ పర్యటన విజయవం తమైందన్నారు. ఇక రష్యాను శిక్షించేందుకు ఆంక్షలు విధించినవారే ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తున్నారని రోమన్ చెప్పారు.

## లోక్‌సభ ముందుకు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు



**ఢిల్లీ:** ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహణను నేరంగా పరిగణించే కీలక బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్.. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025ను లోక్‌సభలో బుధవారం ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళన నడుమ ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. కాసేపటికే సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో మరీ పెరిగిపోయిన నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ గేమ్స్, ఈ-స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లును రూపొందించారు. నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా, లేదా ఆ రెండూ విధించాలని ప్రతిపాదించారు. సంబంధిత అడ్వర్టయిజ్‌మెంట్లలో భాగం పంచుకున్నవారికి గరిష్ఠంగా రెండేళ్ల జైలుశిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికీ గరిష్ఠంగా మూడేళ్ల శిక్ష, రూ.కోటి వరకు జరిమానా వేస్తారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని నేరస్థులుగా కాకుండా.. బాధితులుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. మరోవైపు ఈ బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. గేమింగ్‌పై నిషేధం విధించే కంటే.. నియంత్రణ ఉంచాలని సూచించింది.

## 'నేను అరెస్టయితే పదవికి రాజీనామా చేశా'



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లోక్‌సభలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల సవరణ బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ ఈ మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం, ఆ బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల ఆందోళనలతో లోక్‌సభ అట్టుడికి పోయింది. 30 రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు రద్దయ్యేలా కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఈ బిల్లుతో రాజకీయ దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉందంటూ బిల్లు ప్రతుల్ని చించివేస్తూ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 3గంటల వరకు వాయిదా వేశారు. వాయిదాకి ముందు తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేలా హెూమంత్రి అమిత్‌షా బిల్లును ప్రవేశ పెట్టారు. ఆ సమయంలో ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతుల్ని చించి అమిత్‌షాపై విసిరేశారు. ఈ బిల్లు దేశ సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధం అంటూ నినాదాలు చేశారు. గుజరాత్ హెూంమంత్రిగా ఉన్నప్పుడు అమిత్‌షా అరెస్ట్ అయ్యారంటూ ప్రతిపక్ష ఎంపీలు చేసిన ఆరోపల్ని అమిత్‌షా ఖండించారు. 'అవును ..నన్ను తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేశారు. నేను అరెస్ట్ అయినప్పుడు చేసినా నైతికంగా పదవికి రాజీనామా చేశాను' అంటూ ప్రతిపక్ష ఎంపీలను అమిత్‌షా వారించారు.

## ఎయిత్ స్టూడెంట్ చేతిలో టెన్త్ విద్యార్థి హతం.. ప్రజాగ్రహంతో స్కూలు ధ్వంసం



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. ఏదో వివాదంలో ఎనిమిదో తరగతి.. విద్యార్థి పదో తరగతి విద్యార్థిని కత్తితో పొడవగా, బాధిత విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం బయటకు పొక్కినంతనే ప్రజాగ్రహం పెల్లుబికి పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. ఆగ్రహంతో రగిలిపోతూ కొందరు ఆందోళనకారులు పాఠశాలను ధ్వంసం చేశారు. మణినగర్ ఈస్ట్‌లోని సెవెంత్ డే అడ్వాంటేజ్ చర్చి స్కూల్‌లో ఎనిమిదవ తరగతి విద్యార్థి 10వ తరగతి విద్యార్థిని కత్తితో పొడిచాడు. చికిత్స పొందుతున్న సమయంలో ఆ విద్యార్థి మరణించాడు. అనంతరం బాధిత కుటుంబంతో పాటు సింధీ వర్గానికి చెందినవారంతా ఆందోళనకు దిగారు. పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించిన నిరసనకారులు పాఠశాల సిబ్బందిపై దాడి చేశారు. సమీపంలో పార్క్ చేసిన పాఠశాల బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడులతో పాఠశాల ఆస్తులకు భారీ నష్టం వాటిల్లింది. సమాచా రం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులు పోలీసు వాహనంపై కూడా దాడి చేశారు. పాఠశాల వెలుపల రోడ్డును దిగ్బంధించారు. మణినగర్ ఎమ్మెల్యే, డీపీపీ బల్దేవ్ దేశాయ్, ఏసీపీ పరిస్థితిని చక్కదిద్దడాని ప్రయత్నించారు. బజరంగ్ దళ్, బీహెచ్‌పీ, అఖిల భారత విద్యార్థి పరిషత్ సభ్యులు 'జై శ్రీ రామ్' నినాదాలు చేస్తూ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. చివరికి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది.

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..!

ఇంటర్నెట్ డెస్క్: ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

అసలేం జరిగిందంటే..!

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్‌వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. ఢిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్ర కావచ్చని అనుమానం వ్యక్తంచేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదన్నారు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు.

# ఇంటికో పారిశ్రామిక వేత్త

-మొదటిపేజీ తరువాయి

హబ్ ప్రారంభిస్తున్నాం. రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక సమయం. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారు. రతన్ టాటా ఆలోచనల్ని భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఇన్నోవేషన్ హబ్ లను ప్రారంభించాం. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురం లోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయి. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో ఇన్నోవేషన్ కేంద్రాలు ఉండాలని నిర్ణయించాం. యువతకు ఉన్న వినూత్న ఆలోచనల్ని క్రోడీకరించి ప్రోత్సహించేలా ఈ ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుంది. యువపారిశ్రామిక వేత్తలు అవకాశాలను వాడుకోండి. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను. ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటికీ సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా. అగ్రిటెక్ లో ఇన్నోవేషన్ కు విస్తతమైన అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, ఇలా అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి.' అని సీఎం వివరించారు. సరైన ప్రభుత్వ విధానాలు అవలంభిస్తే ఆదాయం, సంపద వస్తుంది. భవిష్యత్ అంతా ఐటీ రంగానిదేనని నాడు గుర్తించాను. దేశంలో ఎవరూ చేయనంతగా ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాం. సంపద సష్టి జరగాలంటే ఆర్థిక వద్ధి అవసరం. గత 10 ఏళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. అప్పుడు సంపద మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్ధం చేస్తున్నాం. ప్రాంతాల వారీగా అభివద్ధి ప్రణాళికలు రచించాం. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు నాకిచ్చాడు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధింటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్ గా అభివద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం.' అని చంద్రబాబు చెప్పారు. ఏపీలో ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్ ల కోసం రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 24 గంటల్లో ఈ స్థాయి రిజిస్ట్రేషన్లు జరగటంపై ఏపీ ఇన్నోవేషన్ సొసైటీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైంది. గిన్నిస్ వరల్డ్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు అందచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో వివిధ స్టార్టప్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. రతన్ టాటా ఇన్నోవేన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితరులు హాజరయ్యారు.



# ఖజానాకు భారంగా తాయిలాలు

**విజయవాడ :** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల పేరుమీద జరుగుతున్న తాయిలాల పంపకం ఖజానాకు పెనుభారంగా మారుతోంది. గతంలో వైసిపి, ప్రస్తుత కూటమి పోటీపడి మరీ అప్పుల మీద అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిజానికి అవసరంలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కానీ దానకర్ణులు అనిపించుకోవడం కోసం సరైన రాబడి రాకుండానే ఇలా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసం అప్పుల మీద అప్పులు చేస్తూ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేస్తున్న తీరు మేధావి వర్గాల్లో ఏపీ భవిష్యత్తుపై ఆందోళన పెంచుతోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 లో దిగిపోయేసరికి కేవలం సంక్షేమ పథకాలు కోసం ప్రతి ఏటా 70 వేల కోట్ల వరకూ ఖర్చుపెట్టినట్టు ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. దీనికోసం వివిధ కార్పొరేషన్లలోని డబ్బులు సైతం వాడేసారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి మరీ అప్పులు తెచ్చారని టిడిపి, జనసేన తీవ్రంగా ఆరోపించేవి. ఏపీలో అభివృద్ధి పూర్తిగా పడకేసింది అనేది వారి ప్రధాన విమర్శ గా ఉండేది. అమ్మ ఒడి, నాడు -నేడు లాంటి పథకాల వల్ల చాలామందికి మేలు జరిగిన మాట వాస్తవమే అయినా మిగిలిన అనేక పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అనేది చాలామంది ఎనలిస్ట్ లు, ఆర్థిక వేత్తల అభిప్రాయం. అటు అమరావతి పక్కకు పోయి, మూడు రాజధానుల వ్యవహారం బెడిసి కొట్టి, పోలవరం ప్రాజెక్టు అతిగతీ లేని పరిస్థితుల్లో పడిపోవడం తో చివరికి సంక్షేమ పథకాలు సైతం జగన్ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయాయి. అప్పట్లో రాష్ట్రం లోని రోడ్ల పరిస్థితులపై సామాన్యులు, ఆటో డ్రైవర్లు, వాహన దారులు తీవ్ర అసంతృప్తి వెళ్ళబుచ్చేవారు. విచిత్రంగా వీరిలో చాలామంది సంక్షేమ పథకాల లబ్ది దారులే కావడం విశేషం. అంటే ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి, కనీస సౌకర్యాలు ముఖ్యమనేది చాలా స్పష్టంగా పాలకులకు తెలియజేసిన ఎన్నికల ఫలితాలు అవితెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రో డెవలప్మెంట్ లీడర్గా చంద్రబాబు కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆర్థిక పరమైన సంస్కరణలకు ఏమాత్రం వెనుకాడే వ్యక్తి కాదని చంద్రబాబు నాయుడు పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టడానికి ముఖ్యమైన కారణం ఇదే. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు చంద్రబాబుపై రాష్ట్ర అభివృద్ధి అనే యాంగిల్ లోనే ప్రధానంగా ఓట్లు వేశారు. కేవలం సంక్షేమ పథకాలు కోసమే అయితే ఆ ఓటు జగన్ కే వేసి ఉండేవారన్న అభిప్రాయం చాలా మంది రాజకీయ నేతల నుండి వెలువడుతోంది. కానీ చంద్రబాబు మాత్రం సంక్షేమ పథకాలలో కూడా తన ముద్ర చూపే దిశగా ఒకదాని వెంట ఒకటి పథకాలు అమలుచేసుకుంటూ వెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే డెస్ప రేషన్ తో ఇచ్చిన హామీలపై అప్పట్లోనే మేధావివర్గాల నుంచి విమర్శలు వెలువడ్డాయి. ముఖ్యంగా 20లక్షల మంది యువకులకు నెల నెలా 3000 చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న హామీ లపై అవెలా సాధ్యమన్న విమర్శలు బలంగా వచ్చాయి. దానికి తగ్గట్టే ఇటీవల రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా " మహిళలకు 1500 చొప్పున ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ " ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చెప్పకనే చెప్పారు. ఎన్నడూ లేనట్టు మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టిన 2025-26 ఏపీ బడ్జెట్లో కూడా వీటి పై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ బడ్జెట్లో అధిక భాగం సంక్షేమ పథకాలకు కేటాయించారు. ఏపీ జీవనాడి అయిన పోలవరానికి బడ్జెట్ లో కేటాయించింది 6300 కోట్లు మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని చెబుతూనే ఆర్థిక మంత్రి రెవిన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్య లోటు దాదాపు 80000 కోట్లుగా పేర్కొన్నారు. సంక్షేమ పథకాల మాట ఎలా ఉన్నా ఏపీ ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకుంటున్నవి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం, రాజధాని కి ఒక రూపం రావడం. వీటితోపాటు గుంతలు లేని రోడ్లు,లోపాలు లేని విద్య వైద్య సౌకర్యాలు. ప్రస్తుతం ఒకరిపై ఒకరు పోటీపడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న అంశాలకు అడ్డుకట్టుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంక్షేమ పథకాల హామీ లను మరింతగా పెంచే పనిలో కచ్చితంగా రాష్ట్రం లోని పార్టీలు పడతాయి. నిజం చెప్పాలంటే జగన్,చంద్రబాబు ఒక విధమైన పులి స్వారీ చేస్తున్నారనే చెప్పాలి. సవారీ చెయ్యలేరు.. అలాగని కిందకు దిగనూ లేరు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉచిత హామీలతో పరుగులు పెట్టడంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా చర్చించి ఒక కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసిందని అభిప్రాయపడ్డారు సీనియర్ రాజకీయవేత్త, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. ఆయన ప్రస్తుతం జాతీయ పార్టీ బిజెపిలో సభ్యుడిగా ఉన్నారు. ఇలా అన్ని పార్టీలు ఉచితాలకు సంబంధించిన హామీలపై ఒక బ్రేకుల్లేని విధానంతో ముందుకు సాగడం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు చేటు చేయడంతో పాటు పేదలను మరింత పేదలుగా మార్చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.



# సిక్కోలులో భయపెడుతున్న కుక్కలు

**శ్రీకాకుళం :** కిందటి నెల 14న జిల్లాలోని లావేరు మండలం మురపాక గ్రామంలో కుక్క కరవడంతో బొడ్డ అజయ్ అనే 24 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. అజయ్ మృతి చెందిన రోజుకి సరిగ్గా రెండు నెలల ముందు ఊరులో అతనికి కుక్క కరిచింది. అయితే కుక్క కాటును లైట్ తీసుకున్న యువకుడు యాంటి రాబీస్ వ్యాక్సిన్ చేయించుకోకుండా నిర్లక్యం చేశాడు. దీంతో కిందటి నెల 14న ఇంటి వద్ద అజయ్ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు యువకుడిని వెంటనే శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు అజయ్. అయితే అజయ్ మృతి చెందిన 34 రోజులకు అనగా సోమవారం మధ్యాహ్నం బూర్జ మండలం తోటవాడకు చెందిన దనాన అప్పమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలు కుక్క కాటుకు మృతి చెందింది.కిందటి నెల 27న ఒకేరోజు తోటవాడకు చెందిన అప్పమ్మతో పాటు అదే మండలంకి చెందిన అయ్యవారిపేట, అన్నంపేట కొల్లివలస, కంట్లాం గ్రామాలలో 15మందిని, రెండు ఎద్దులను పిచ్చి కుక్క కరిచింది. ఒక్క ఉదుటున అప్పమ్మపైకి ఎగిరి కన్ను పక్క భాగం అంతటిని నోటితో పట్టి పీకేసింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని శ్రీకాకుళం హాస్పిటల్కు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం మళ్లీ అక్కడి నుంచి విశాఖపట్నంలోని హాస్పిటల్కు తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అయితే ఇటీవలే ఇంటిపట్టున ఉంటూ టైముకి మందులు వేసుకుంటుండగా ఆదివారం అడెన్గా ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చింది. దీంతో శ్రీకాకుళం ఉఉఊ కి తరలించారు కుటుంబసభ్యులు. దీంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అప్పమ్మ సోమవారం మధ్యాహ్నం మృతి చెందింది. కిందటి నెల అప్పమ్మను కరిచిన పిచ్చి కుక్కే.. రెండు ఎద్దులను కూడా కరిచింది. దీంతో కొద్ది రోజులకి ఆ ఎద్దులు కూడా చనిపోయాయి. అలా మాట్లాడిన మరుసటి రోజే అప్పమ్మ మృతి చెందింది. అప్పమ్మ మృతితో మిగిలిన కుక్కకాటు బాధితులు తమ ఆరోగ్యం పట్ల ఆందోళన చెందు తున్నారు. 2023 ఏప్రిల్లో జి.సిగడాం మండలం మెట్టవల సలో 18 నెలల చిన్నారిని కుక్క నోటితో కరుచుకొని సమీప తోటల్లోకి తీసుకువెళ్లి తీవ్రంగా గాయపరించింది. తరవాత తల్లిదండ్రులు చిన్నారిని రాజాం ప్రభుత్వ హాస్పిటలకి తరలిం చినప్పటికీ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. ఇలా కుక్కలు కరిచి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వాసులు కుక్కను చూస్తే చాలు బెంబేలెత్తి పోతున్నారు

## ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు సర్వే

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు :** రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్ధిదారులు ఇంకా గహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. 2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్ధిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

## 'స్త్రీ శక్తి' పథకం మహిళలకు ఆర్థిక భరోసా

-మొదటిపేజీ తరువాయి

అభిప్రాయాలను మంత్రి ఎస్. సవిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి ఎస్. సవిత మీడియాతో మాట్లాడుతూ మహిళలను గౌరవించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఆకాశంలో సగం అవనిలో సగం అంటూ మహిళలు కూటమి పాలనలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించటం ఆనందంగా ఉందన్నారు. బస్ స్టేషన్ లో అవ్వని, అమ్మనీ, ఎవ్వరిని పలకరించినా ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కు జేజేలు పలుకుతూ, హదయ పూర్వకంగా అభినందనలను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం వల్ల మహిళలు ఎంతో ఆనందంతో బస్సుల్లో ప్రయాణించడం చూస్తుంటే ఎంతో ఆనందంగా కల్గుతుందన్నారు. సూపర్ సిక్స్ లో ఇప్పటికే ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాలను అమలు చేయడం జరుగిందని, పెన్షన్ లను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యత ఇచ్చిన వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో ఆస్తి హక్కు కల్పించారన్నారు. తదనంతరం అదే ఒరవడిని కొనసాగిస్తూ వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. గత ప్రభుత్వం ధరలను పెంచి పేదవాడిని పలు ఇబ్బందులకు గురిచేసిందన్నారు. మా ప్రభుత్వం పేద వారికి బాసటగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో వారికి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్త్రీ శక్తికి ఎదురులేదని వారు ఆర్థికంగా స్థిరపడే విధంగా వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలకు అవకాశాలిస్తే అద్భుతాలు సష్టిస్తారన్నారన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు నెలకు కనీసం రూ. 3,000 వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవటంతోపాటు ఏడాదికి రూ. 36,000 ప్రయాణ ఖర్చు కలిసి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు కషి చేస్తోందన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే భోజనం, టిఫిన్ అందిస్తున్నామన్నారు.

## విశాఖ ఉక్కుపై కుట్ర తగదు చంద్రబాబు'

-మొదటిపేజీ తరువాయి

తీసేశారు. అబద్ధాలపై చర్యలు తీసుకోవాల్సి వస్తే సీఎం, మంత్రులపై చర్యలు తీసుకోవాలి. స్టీల్ ప్లాంటు లో 32 విభాగాలు ప్రైవేట్ పరం చేశారు. వైఎస్సార్సీపీకి ద్వంద వైఖరి లేదు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేదే మా నినాదం.స్టీల్ ప్లాంట్ కి 14 వేల కోట్లు ప్యాకేజీ ఇచ్చినప్పుడే మేము అనుమానం వుంది అని చెప్పాం. స్టీల్ ప్లాంట్ అప్పులు తీరాక ప్రైవేట్ చేయాలని పన్నాగం చేస్తున్నారు.సీఎం ఢిల్లీ వెళ్లినప్పుడు స్టీల్ ప్లాంట్ గురుంచి ఎందుకు మాట్లాడటం లేదు'అని ప్రశ్నించారు.

## రెండేళ్లలో 9లక్షల ఇళ్ల నిర్మాణం

**అమరావతి:** గృహ నిర్మాణశాఖ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసిందని, ఆరు లక్షల మందికి గృహ అవసరాలున్నట్టు గుర్తించామని మంత్రి పార్థసారథి తెలిపారు. గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రులు పార్థసారథి, నారాయణ మీడియాతో మాట్లాడారు. "ఎంత మందికి ఇళ్లు కావాలనేదానిపై 15 రోజుల్లో సర్వే చేస్తాం. ఎన్టీఆర్ హౌసింగ్ కింద గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. హౌసింగ్, టిడ్కో కలిపి 2లక్షల ఇళ్లు సంక్రాంతికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. పీఎంఏవై కింద మిగిలిన 5లక్షల ఇళ్లను రెండో ఏడాది పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. రెండేళ్లలో మొత్తం 9లక్షల ఇళ్లు పూర్తి చేసేలా హౌసింగ్ విభాగం చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం రూ.2,900 కోట్ల కేంద్రం నిధులను మళ్లించింది. అప్పటి ఆర్థిక అవకతవకలను సీఎం దృష్టికి తీసుకెళ్లాం. గత ప్రభుత్వం తప్పిదం కారణంగా లబ్ధిదారులు చెల్లించాల్సిన ఈఎంఐలు రూ.140 కోట్లను సీఎం ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వం చెల్లించింది" అని మంత్రులు వివరించారు.

## 10 వేల మంది ఆడపడుచులకు చీరలు.. పవన్ కానుక..

**కాకినాడ :** శ్రావణమాసం చివరి శుక్రవారం పిఠాపురం పాదగయలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నారు.. పదివేల మంది ఆడపడుచులకు చీరలను, పసుపు, కుంకుమ పవన్ కళ్యాణ్ కానుకగా అందజేయనున్నారు..పిఠాపురం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. నియోజకవర్గం కోసం ఆయన చేసే పనులు చూసి అదృష్టం చేసుకున్నారురా బాబూ అంటున్నారు పక్కన నియోజకవర్గ ప్రజలు.. ఎందుకంటే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం అవకాశం కుదిరినప్పడల్లా ఏదోలా తీర్చేసుకుంటున్నారని మరికొంత మంది చెప్పు కొస్తున్నారు.. ఇప్పుడు మళ్లీ పిఠాపురం నియోజకవర్గం వార్తల్లో నిలుస్తోంది..సాధారణంగా వరలక్ష్మి వ్రతాలు ఇళ్లల్లోనూ, లేదా ఏదైనా పుణ్యక్షేత్రాల్లోనూ జరుగుతుంటాయి.. ఇంకా అనుకుంటే సామూహిక వ్రతాలు నిర్వహిస్తుంటారు.. అయితే ఈసారి పిఠాపురం నియోజకవర్గంలో జరిగే వరలక్ష్మి వ్రతాలు చాలా ప్రత్యేకంగా జరుగుతాయంటున్నారు జనసేన నేతలు.. పిఠాపురంలో ఉన్న పాదగయ క్షేత్రంలో వేలాది మంది మహిళలతో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్లు జనసేన ఎమ్మెల్సీ, మండలి విప్ పి.హరిప్రసాద్ పిఠాపురం వెల్లడించారు.. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని పదివేల మంది అడపడుచులకు కానుకగా చీరలు, పసుపు, కుంకుమ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందించనున్నట్లు వెల్లడించారు.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చివరి శ్రావణ శుక్రవారం పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతికా అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్టు శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్ తెలిపారు. వరలక్ష్మి వ్రతాల సందర్భంగా ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ పంపే పసుపు, కుంకుమ, చీరలు కానుకగా అందించనున్నట్టు చెప్పారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శుక్రవారం నిర్వహించనున్న వరలక్షీ వ్రత ఏర్పాట్లపై ఆలయ అధికారులు, పోలీసు అధికారులు జనసేన నేతలతో చర్చించారు. వరలక్ష్మి వ్రత ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

## సంపాదకీయం

# నామమాత్రమైన సంక్షేమ చట్టాలు

కన్నవారు, తాము పెంచి పెద్ద చేసిన తమ వారు, బంధు బాంధవులు, కడదాక తమకు వెన్నంటి ఉంటారని అనుకుని, అశక్తత ఆవహించిన ముదిమి వయసులో, అందరూ వదిలి వేస్తుండగా, ఒంటరితనం భరించడం భయంకరమైన వేళ... విధి వంచితులైన ఎందరో వయోవృద్ధులు, పడుతున్న బాధలు వర్ణనాతీతం. వయో వృద్ధుల సంక్షేమార్థం చేసిన చట్టాలు, వాటి అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కాగితాలకే పరిమితమై, ఆచరణకు నోచుకోలేక మృగ్యాలే అవుతున్నాయి. భారత దేశంలో ప్రస్తుతము 15కోట్లమంది వృద్ధులున్నారు. 2050 నాటికి వీరి సంఖ్య 32.3కోట్లకు చేరుతుందని అంచనా. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వృద్ధుల సంఖ్య అప్పటికి రెండున్నర కోట్లు దాటే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వయోవృద్ధులు ఉండగా, వీరిలో 10 శాతంకు మించకుండా ఆర్థికంగా, ఆరోగ్యంగా, తమ తమ పిల్లల, బంధువుల వద్ద ఉంటుండగా, మరికొందరు తమ పిల్లలే చేర్పించిన అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలో తమ దుస్థితిని తామే తిట్టు కుంటూ, కాలం వెళ్లదీస్తున్నారు. ఆకలితో అలమటిస్తూ, అనారోగ్యాలకు బలి అవుతూ, నిరాదరణ నీడలో మగ్గుతూ, ఎందరో తమ దుస్థితికి ఆవేదన చెందుతుండటం హృదయ విదారకమై, గుండెలను పిండి వేస్తున్న సచిత్రం సర్వత్రా సాక్షాత్కార మిస్తున్నది. దేశంలో నెలకొన్న పరిస్థితుల వల్ల సామాన్యులకు నానాటికీ బతుకు భారము అవుతున్న రోజులివి. అదేక్రమములో వృద్ధుల పట్ల నిరాదరణ కూడా అంతకంతకు ఎక్కువై పోతోంది. దేశాన్ని పాలిస్తోంది ప్రధానంగా వృద్ధనేతలే అయినప్పటికీ వయోవృద్ధుల సమస్యలకు పరిష్కారం కనబడక పోవడము అసలైన విషాదం. దేశంలోని ప్రతి అయిదుగురి వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేదింపులకు గురవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులే వృద్ధుల పాలిట శత్రువులుగా మారుతున్నారు. దూషణలకు పాల్పడటమే కాకుండా కొందరు శారీరక హింసకూ పాల్పడు తుండటం పతనమవుతున్న మానవతా విలువలకు నిదర్శనం. వాస్తవానికి వృద్ధులు జాతి సంపద! వారి అనుభవాలు ముందు తరాలకు అమూల్యమైన పాఠాలు. అందుకే పాశ్చాత్య దేశాలు వృద్ధుల సంరక్షణకు దీటైన చట్టాలు రూపొందించాయి. బతికినంత కాలం వృద్ధులను కుటుంబ సభ్యులు ఆదరణతో చూసుకునే విధంగా పటిష్ఠ నిబంధనలు చట్టంలో పొందు పరచారు. అనేక దేశాలు చట్టాలు చేసిన 50 ఏళ్ళ తర్వాత, "తల్లిదండ్రుల, వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007" మన దేశంలో రూపొదించ బడ్డది. ఐతే దీని గురించి ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించక పోవడం, సదరు చట్టంపై చాలా మందికి అవగాహన లేకపోవడం, సర్వత్రా కనిపిస్తున్నది. ఫలితంగా ఆ చట్టం నిరుపయోగం అవుతున్నది. సంరక్షణ, భద్రత కల్పించాల్సిన వయోవృద్ధులను, సీనియర్ సిటిజన్లను కుమారులు, కూతురులు విడిచిపెట్టి, పరిత్యాగం చేసే విధంగా, బుద్ధిపూర్వకంగా వ్యవహరించినా, చట్ట ప్రకారం శిక్షార్హమే. శిక్షాకాలం ఒక టర్మ్‌కు, మూడు మాసాల జైలు శిక్ష లేదా అపరాధ రుసుము, గరిష్టంగా ఐదు వేల రూపాయలు, రెండింటిని విధించవచ్చు. జిల్లాస్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ కు జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్. డి. ఓ. నిర్వహణ అధికారులుగా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని, సీనియర్ సిటిజన్లకు వేరుగా క్యూ పద్ధతి ప్రవేశపెట్టాలని, దీర్ఘకాలిక, అంతిమ పునర్వికాసం లేని రోగాల చికిత్సల సదుపాయాలు, ప్రభుత్వమే కల్పించాలని, 2007 సంక్షేమ చట్టం నిర్దేశిస్తున్నా, అమలుకు నోచుకోక పోవడం శోచనీయం. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం జారీచేసిన వృద్ధుల సీనియర్ సిటిజన్ సంక్షేమ చట్టం పై, సదవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాటు, ప్రతి జిల్లాలో ఒక వృద్ధాశ్రమం, సీనియర్ సిటిజన్ "డే కేర్" సెంటర్ల నిర్వహణ, ప్రతి మండలంలో వీరి రక్షణ, వైద్య సహాయం కోసం వైద్యశాల, బాధ్యతను ప్రభుత్వం పూర్తిగా మరిచింది. వయోవృద్ధుల సంక్షేమానికి ఒక డైరెక్టరేటును ఏర్పరచి తగిన నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. జిల్లాలలో సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ లను నెలకొల్పాలి. తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ మరియు సంక్షేమ నియమావళి చట్టం 2011 నిబంధనల మేరకు, జిల్లా కేంద్రాలలో అప్పిలేట్ ట్రిబ్యునళ్ళు, డివిజన్ కేంద్రాలలో ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేసి బాధితుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలి. ఇతర రాష్ట్రాలలో రవాణా సంస్థల బస్సులలో, 30 శాతం రాయితీ ఉండగా, తెలంగాణలో ఇప్పటివరకు లేదు. ఇంటి పన్నులో 30% రాయితీ ఆదాయపు పన్ను పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి. కళ్ళజోళ్ళు, వినికిడి తదితర పరికరాలు, వీల్ చైర్స్, వాకింగ్ సాధనాలు అందించాలి. వీరి రక్షణ చర్యలు గైకొనాలి. దేవాలయాలలో ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించాలి.

# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి



బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలితనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమముగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యముగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికీ ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా ఆగష్టు 21న అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ డే జరుపు కుంటున్నారు. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు తున్నాయి. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో– వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప– ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై 'హెల్పేజ్ ఇండియా' వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యులనుంచే నిరాదరణ ఎదురవుతోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. 'తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం'గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు. గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధపడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే– రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

# ఉద్దిష్టమైనది మాస శివరాత్రి



మాస శివ రాత్రి. ప్రతి నెలా వచ్చే మన శివుని పండుగ. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా కృష్ణ పక్షం చతుర్దశి నాడు ఆ భోళా శంకరుని ఉద్దేశించి చేసుకునే పూజ. ఈ రోజున ఉపవాసం, ప్రదక్షిణాలు ప్రత్యేకముగా, విశిష్టముగా ఉంటాయి. చంద్రమా మనసో జాతః అని పెద్దలు చెపుతూ ఉంటారు. అంటే చంద్రుడు మన మనస్సుకు కారకుడు. చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడు కేతువు ప్రభావము ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ చంద్రుడిని తల పైన పెట్టుకున్న చంద్రశేఖరుని శరణు వేడడం సదాచారం. ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మహామంత్రం యజుర్వేదం రుద్రాధ్యాయం లోనిది. 'న, మ, శి, వ, య. మంత్రం' 'ఓం' కారంతో ప్రారంభం అవుతుంది. ఓం... మహాబీజాక్షరం. 'న' అనేది భగవంతునిలోని కాంతిని తెలియ చేస్తున్న ఈ పంచాక్షరాలను పంచభూతాలు అని కూడా అంటారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు నిర్వచనం చెప్పారు. ఈ మంత్రోచ్చారణ పంచ భూతాల సంబంధంగా చెపుతారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు వివరణ ఇచ్చారు. మానవ శరీరం పంచభూతాత్మకం. నమశ్శివాయ అనే అయిదు అక్షరాలను పలికినప్పుడు పంచ భూతాలతో నిండిన శరీరం శుభ్రమవుతుంది. ఒక్కో అక్షరం ఒక్కో భూతాన్ని శుభ్రం చేస్తుంది. 'న' భూమికి సంబంధించిన భాగాలను, 'మ' నీటికి సంబంధించిన భాగాలను, 'శి' అగ్నికి సంబంధించిన భాగాలను, 'వ' గాలికి సంబంధించిన భాగాలను, 'య' ఆకాశానికి సంబంధించిన భాగాలను పరిశుభ్రం చేస్తాయి. భోళా శంకరుడు అభిషేక ప్రియుడు నాలుగు చుక్కల నీరు పోసి, మూడు దళాలు ఉన్న బిల్వ దళం మనసారా పెడితే సంతోషించి వరాలనిచ్చే వరదుడు. శివభక్తుడైన సౌనంద గణేశ ముని ఒకసారి యమ లోకానికి వెళ్లగా యమధర్మరాజు ఆయనను సత్కరించి, వచ్చిన కారణమేమిటని అడిగాడు. తాను యమలోకంలోని విశేషాలను చూడడానికి వచ్చినట్లు ముని చెప్పారు. దీంతో తన లోకంలో నరక యాతనలు అనుభవిస్తున్న పాపాత్ములను యముడు ఆ మునికి చూపించాడు. వారి పరిస్థితికి జాలిపడిన ఆ మహర్షి.. ఓ జనులారా! ఇది 'ఓం నమశ్శివాయ' అనే మంత్రం దీనిని ఉచ్చరిస్తే మీ యాతనలు పటాపంచ లవుతాయని తెలిపారు. ముని చెప్పగా వారంతా పంచాక్షరిని జపించారు. దీంతో వారికి నరక విముక్తి లభించి, అంతా కైలాసం చేరుకున్నారట. అధికార గర్వముతో దుర్వాస మహర్షిని అవమానించిన దేవేంద్రుడు ఆ మహానుభావుని శాప కారణంగా తన సమస్త సంపదలు సముద్రం పాలు అవ్వడం చూస్తూ ఉండి పోయాడు. మందర పర్వతమును కవ్వముగా, వాసుకిని తాడుగా చేసుకుని క్షీర సాగరమును మథించినప్పుడు ముందుగా లోకాలన్నిటినీ భస్మం చేస్తుందా అని అనిపించేలా ఉగ్రతతో హాలాహలం పుట్టింది. అమ్మవారి అనుమతి తీసుకుని ఆ లోకాధారుడు ఆ కాలకూట విషయాన్ని తాను స్వీకరించి లోకాలను కాపాడాడు. క్షీరసాగర మథనం మరలా కొనసాగేలా చూసాడు. తన లోపల ఉన్న లోకాలకు కష్టం కలగకుండా గొంతులోనే నిలుపుకుని శ్రీకంఠుడు, గరళకంఠుడు, నీలకంఠుడు అయ్యాడు. శివుడికి ఈ రోజును ప్రీతి పాత్రమైన రోజున శివుడికి అభిషేకాలు, పూజలు చేయడం వలన కోరిన కోర్కెలు నెరవేరుతాయి అని ప్రతీతి. శివరాత్రి అనగా శివుని జన్మదినం (లింగోద్భవం) అని అర్థం. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా జరుపుకునేదే మాస శివరాత్రి. మహాశివుడు లయ కారకుడు. లయానికి (మృత్యువునకు) కారకుడు కేతువు. అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి సమయంలో చంద్రుడు క్షీణించి ఉంటాడు. చంద్రమా మనసో జాతః అనే సిద్ధాంతము ప్రకారము చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడూ జీవులపై ఈ కేతు ప్రభావము ఉండటము వలన వారి వారి ఆహారపు అలవాట్లపై ప్రభావము చూపడం వలన జీర్ణశక్తి మందగిస్తుంది. తద్వారా మనస్సు ప్రభావిత మవుతుంది. మాస శివరాత్రి నాడు ఉపవాసము ఉండి, వీలైతే శివాలయ దర్శనం చేసుకొని, శక్తి మేర 3, 5, 11, 18, 21, 54, 108 ఇలా ప్రదక్షిణలు చేయవచ్చు. అదేవిధంగా ఆరోజు ప్రదోష వేళ శివునకు మారేడు దళములతో లేదా కనీసము గంగా జలముతో అభిషేకాది అర్చనలు చేయడము మంచిది. ఇవేమీ చేయడానికి అవకాశములేని వారు, ఆరోగ్యవంతులు, అలాగే గృహములో అశౌచ దోషము లేనివారు ఈ రోజు ఉపవాసము ఉండడం చేయాలి. శివనామ స్మరణ చేస్తూ సాయంకాలం ప్రదోష సమయంలో శివునికి అభిషేకం చేయాలి. అభిషేకానంతరం, బిల్వాష్టోత్తరం చెపుతూ బిల్వ దళాలను శివునికి అర్పించాలి. కనీసం ఉపవాసం ఉండి, సాయం కాలం శివాలయానికి వెళ్ళి దీపారాధన చేసి పంచాక్షరీ మంత్రమైన ఓం నమః శివాయను జపించడం కూడా మంచిది. పన్నెండు మాస శివరాత్రులలో ఏ శివరాత్రికైనా సత్కర్మలు చేయడం వల్ల సత్ఫలితాలు పొందుతారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



అన్నదానం మహా పుణ్యకారం... అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్
అన్నదాత సుఖీభవ... రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 20 ప్రజా జ్యోతి** ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా,సానిపాయ (గ్రా), వెల్లలూరు వాండ్లపల్లి వాస్తవ్యులు పునర్విక రెండవ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి గుగ్గిళ వెంకట మల్లేష్,తల్లి గుగ్గిళ శ్రావణి దంపతుల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాతలు గుగ్గిళ వెంకట మల్లేష్,గుగ్గిళ శ్రావణి దంపతులు మాట్లాడుతు ఈ రోజు మా కూతురు పునర్విక రెండవ పుట్టిన రోజు సందర్భముగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, కోశాధికారి కె.మనోహర్ రాజు, వృద్ధాశ్రమం సిబ్బంది, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రాజుపాలెం-రామవరం రోడ్డు వేయాలంటూ వైసీపీ ఇంచార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో వినూత్న నిరసన



రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి తోట రాంజీ ఆధ్వర్యంలో రోడ్లపై వరినాట్లు వేస్తూ నిరసన





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రాజుపాలెం నుండి రామవరం వరకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీమంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తోట రాంజీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , స్థానిక ప్రజలు రోడ్లపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ అధ్వానంగా ఉన్న ఈ రహదారిపై ప్రయాణం చేస్తూ పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రస్తుత పాలకులు,సంబంధిత అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.నా పదవి కాలంలో ఈ రోడ్డుని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పలుమార్లు అభివృద్ధి పనులు చేపట్టానని, మన ప్రక్కనున్న నియోజకవర్గాల్లో గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యేలు రోడ్ల నిర్మాణానికి కృషి చేసి అభివృద్ధి చేసారని కానీ ఆ సమయంలో ఉన్న జగ్గంపేట ఎమ్మెల్యే అసమర్థత వల్లే ఈ రోడ్లకు ఇప్పుడు దుస్థితి వచ్చిందన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు గడుస్తున్నా ప్రస్తుత పాలకులు కుంటిసాకులతో పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణం చేపట్టడం లేదంటూ మండిపడ్డారు.ఈ రహదారి దుస్థితిపై త్వరలో సంబంధిత అధికారుల్ని కలిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతామని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనకు వస్తే ఈ రోడ్డుపై ప్రయాణించి ప్రజల యొక్క కష్టాలను తెలుసుకోవాలన్నారు. అభివృద్ధి అంటే ఏదో రెండు సిమెంట్,బీటీ రోడ్లు వేసి డప్పు కొట్టుకోవడం కాదని అస్తవ్యస్తంగా ఉన్న ఇటువంటి రోడ్లు వేసి అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవాలని ప్రస్తుత పాలకులని ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, కరుటూరి శ్రీనివాస్,తేజోమూర్తుల జగదీష్ శర్మ,కిర్లంపూడి,జగ్గంపేట మండలాల పార్టీ అధ్యక్షులు పెనగంటి రాజేష్,రావుల గణేష్ రాజా ,తామరాడ, పాలెం, వీరవరం సర్పంచులు తోట అయ్యన్న, అడబాల సుబ్బారాయుడు, అంబటి బొజ్జమ్మ,తేజోమూర్తుల జగదీష్ శర్మ,అంబటి బొజ్జమ్మ,ఓలేటి రాజేశ్వరరావు ,పాముల చంటిబాబు,వేగి రామకృష్ణ, కర్రి వెంకటరమణ, ఆదారి మహేష్, ఆరిశ సత్యనారాయణ, కాపువరపు వెంకటరమణ, కాపవరపు ప్రసాద్, అంబటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఏ ఎస్ పి ఎం. వెంకటాద్రి



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 20 ప్రజాజ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో,ఎన్.ఎస్.ఎస్ విభాగపు ఆధ్వర్యంలో బుధవారం నాడు ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం. వెంకటాద్రి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని, ర్యాగింగ్ రహిత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ర్యాగింగ్ కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు శాఖ కేసులు నమోదు చేసి తద్వారా యువత విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శాశ్వతంగా దూరమవుతారని తెలియజేశారు. జూనియర్ మరియు సీనియర్ విద్యార్థులు కళాశాలలో సోదరుభావంతో, క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ కనబరిచి సమాజంలో గుర్తింపును సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, గంజా, కొకైన్, హెరాయిన్, గుట్కా ,పొగాకు ,ఆల్కాహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం, వంటి దుష్ప్రభావాలకు గురి అవుతారని వివరించారు .మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు .కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాగింగ్ 1997 ఆక్ట్ ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కళాశాల ఆవరణలో ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే అనర్థాలను విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కోసం దృశ్య రూపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ విష సంస్కృతిని ప్రతి విద్యార్థి బహిష్కరించి క్రమశిక్షణతో విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అభిప్రాయపడ్డారు. మత్తుపదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరంగా మారుతుందని వివరించారు. మాట్లాడుతూ మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోని కి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ మరియు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, ర్యాగింగ్ మరియు డ్రగ్ అబ్యూస్ కమిటీ కన్వీనర్ కె. మురళి ఎన్ ఎస్ ఎస్ విభాగాధిపతి కే రెడ్డయ్య వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్.కె.పి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆవిష్కరణ ఆంధ్ర ప్రతిజ్ఞ



**గుంతకల్లు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీకళాశాల లో ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు బుధవారం ఏపీ ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0 (2024- 29 ) లో భాగంగా ఆవిష్కాంధ్ర 2025 ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రాలు ప్రారంభోత్సవం సందర్భంగా ఎస్కేపి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య ప్రతి విద్యార్థి వారి వారి నైపుణ్యా లను గుర్తించి స్టార్టప్ సంస్థలను నెలకొల్పటానికి వారిని ప్రోత్సహిస్తూ ప్రసంగిం చారు. అదేవిధంగా ఆవిష్కర ణ ఆంధ్ర రిజిస్ట్రేషన్స్ విద్యార్థు లతో చేయించి వారికి సర్టిఫికె ట్లు పొందడానికి అవకాశం కల్పించారు.ఇందులో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆవిష్కరణ ఆంధ్ర రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రాల ఆవిష్కరణ కార్యక్ర మాలు అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమంను వీక్షిస్తూ వారి ప్రసంగాన్ని వింటూ, విద్యార్థు లతో ఆంధ్ర ఆవిష్కరణ ప్రతిజ్ఞ చేపించారు.ఇందులో భాగంగా విద్యార్థులను ప్రోత్సహించడా నికి డాక్టర్ యు.రాఘవేంద్ర ప్రసాద్ వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఐదువేల రూపాయలు విరాళంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు సీఎం జాకీర్ హుస్సేన్, కెమిస్ట్రీ ఆధ్యాపకులు ,కే.రాజశేఖర్ మరియు శివప్రసాద్ ఇతర విద్యార్థి విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీబి వ్యాధి నివారణ చర్యలపై డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




**గుంతకల్లు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎస్ కే పి. ప్రభుత్వ డిగ్రీ (అటానమస్) కళాశాలలోబుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమము జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో టీబి వ్యాధి వ్యాప్తి ,నివారణ చర్యలు, చికిత్సల గురించి ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులతో చర్చించడం జరిగినది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు "టీబి వ్యాధిబి అవగాహన, నివారణ చర్యలు అనే విషయం మీదవ్యాస రచన,వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగినది. 2025 నాటికి భారతదేశం నుంచి టీబి వ్యాధిని సమూలం గా నిర్మూలించాలి అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం మేరకు కళాశాలలో విద్యార్థులకు జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వ్యాసరచన పోటీలతో పాటు డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించడం జరిగినది. అనంతరం విద్యార్థులకు విజేతలకు బహుమతి ప్రధానం జరిగినది.ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ అధిపతి బి.జమీల బీబీ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎన్.నారాయణ, బోటనీ డిపార్ట్మెంట్ అధ్యాపకు లు భీమ లింగయ్య పాల్గొనడం జరిగినది.

## జిల్లా కేంద్రగారం నుండి కాకాణి విడుదల



**ఆగస్టు 20 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి )** విడుదల అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాని... నాకున్న ఆస్తి ప్రజలు అభిమానం.. జిల్లా కేంద్ర కారాగారం లో అందరూ వైసీపీ వారే.. జైలు అంటే భయపడాల్సిన అవసరం లేదు, చంద్రబాబు నాయుడు దయవల్ల జైల్లో వైసిపి వారితో ఎక్కువ సమయం గడిపే అవకాశం వచ్చింది.హైకోర్టు బెయిలు మంజూరు చేసిన తర్వాతా కూడా ఉద్దేశపూర్వకంగానే విడుదల ఆలస్యం చేశారు.నాకోసం నిన్న సాయంత్రం ప్రజలు వచ్చారు.. ఈరోజు ఉదయం కూడా వచ్చారు ప్రజల అభిమానం మర్చిపోలేనిది. నెల్లూరు జిల్లా లో రెండు సార్లు గా మంత్రిగా పని చేసిన వ్యక్తి నీ ఇన్ని రోజులు జైల్లో ఉంచడం చరిత్రలో ఇదే మొదటిసారి.6 కేసులు సోషల్ మీడియా కేసులు పెట్టారు, ఓట్లు వేస్తే లిక్కర్ ఇస్తా అని నేను చెప్పానని హాస్యాస్పదంగా లిక్కర్ కేసులను నమోదు చేశారు.జైల్లో వేసినంత మాత్రాన మనోధైర్యం కోల్పోలేదు నేను ఆరోగ్యంగానే ఉన్న మానసికంగా ధైర్యంగా ఉన్న,సోమిరెడ్డి సోమిరెడ్డి కొడుకు చేసే తప్పులను కచ్చితంగా ఎత్తిచూపుతాను అని అన్నారు.

## మోడల్ స్కూలు నందు అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆకస్మిక తనిఖీ



**రామాపురం ఆగస్టు 20 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలను అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.వి.ఎన్. కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీచింగ్ మరియు నాన్- టీచింగ్ సిబ్బంది ఇన్ టైమ్ అవుట్ టైమ్ హాజరు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల పరిశీలన మరియు ఉపాధ్యాయులుతో ముఖాముఖి, విద్యాశక్తి క్లాసుల పనితీరు, ఎంసెట్, జెఈఈ, నీట్ తరగతుల నిర్వహణ, ఎన్ ఎంఎస్ఎస్ క్లాసులనిర్వహనగురించిసమీక్షించారు. అనంతరం స్టాఫ్ మీటింగు నిర్వహించి విద్యార్థుల నమోదు శాతము, హాజరు శాతము మరియు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజనము మరియు ఆదర్శ పాఠశాల వసతిగృహ పరిశీలన చేశారు. ఈ భోజనము, స్టాకు, వంటగదులు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ శ్యామల దేవి ఉపాధ్యాయులు మరియు వసతి గృహం వార్డెన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా పోలీసులు





**బాపట్ల ఆగస్టు 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత నియమాలు, మహిళా చట్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే ముప్పు వంటి అంశాలపై పోలీస్ అధికారులు విద్యార్థులకు చైతన్యం కల్పించారు.శక్తి యాప్‌లో (ఎస్ఓఎస్) బటన్ ఉపయోగించు విధానం, సైబర్ మోసాల భారిన పడకుండా అప్రమత్తంగా ఉండే విధానం, మహిళలకు ఉన్న చట్టపరమైన రక్షణలు, డ్రగ్స్ వలన కలిగే శారీరక-మానసిక సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1900 కు కాల్ చెయ్యాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీస్ అధికారులు సూచించారు.


# తొలగించిన వికలాంగుల పింఛన్లను తిరిగి పునరుద్దించా లని మున్సిపల్ ఆఫీస్ ముందు వికలాంగులకు అర్జీలు రాస్తూ.. ధర్నా


**గుంతకల్లు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన వికలాంగుల పింఛన్లను తిరిగి పునరుద్దించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు వికలాంగులకు అర్జీలు రాస్తూ..ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల కొన్ని వేల పింఛన్లు తొలగిస్తూ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ కారణంగా వేలమంది వికలాంగుల కుటుంబంలో తీరని బాధని మిగిలిస్తూ,వారి ఆవేశానికి రాష్ట్ర ప్రభుత్వం గురవుతోంది ఏ వికలాంగుల పింఛన్లు అయితే తొలగించా రో అవి వెంటనే పునరుద్దించా లని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని,కేవలం గుంతకల్లు పట్టణంలోని 350 పింఛన్ పైగా. గుంతకల్లు మండలం లోని గ్రామాలలో 250 పింఛన్లు పైగా తొలగించడం జరిగింది .ఒక గుంతకల్లు పట్టణం మరియు మండల వ్యాప్తంగా 600 వికలాంగుల పింఛన్లు తొలగించారంటే మరి నియోజకవర్గంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని వేల పింఛన్లు తొలగిచారో అర్థమవుతుంది. నూటికి 100% శాతం, 90%, 80%, 70%, 60%, 50 శాతం పుట్టుకతోనే మానసిక వికలాంగులుగా, మూగ, చెవుడు, అంగవైకల్యం,కంటి చూపు లేక వికలాంగుల పింఛన్ పొందుతున్న లబ్ధి దారులకు ఈరోజు కూటమి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసింది. ఇప్పటికైనా రీ వెరిఫికేషన్ పేరుతో తొలగించి న వికలాంగుల పింఛన్లను తిరిగి యధా విధంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వికలాంగులం దరిని కలుపుకొని ఈనెల 22వ తేదీన శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ ధర్నాలో తొలగించిన వికలాంగుల పింఛన్ దారులు,వారి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని తిరిగి పింఛన్ పొందేందుకు ఈ ధర్నాలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, సాకే నాగరాజు, సురేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు వైటి చెరువు రమేష్, తిమ్మప్ప, వెంకీ వికలాంగులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్ అలాం నవాజ్,ఫీరోజ్ అలిఖాన్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి







**గుంతకల్లు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా గుంతకల్లుకు చెందిన కాంగ్రెస్ పార్టి సినియర్ నాయకులు షేక్ ఆలంనావాజ్ ను,యమ్ ఫీరోజ్ అలిఖాన్ ను నియమిస్తూ,నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వై. మధుసుదన్ రెడ్డి మంగళవారం వారికి అందజేసినట్లు అలాం నావాజ్, యమ్. ఫీరోజ్ అలిఖాన్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ నియమకాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్ షర్మిల్లా రెడ్డి పర్యవేక్షణలో ఆమె ఉత్తర్వుల మేరకు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రదాన కార్యదర్శిగా పి.నబీరసూల్ను నియమిస్తు గుంతకల్లు నియెజకవర్గం నుండి ముగ్గురు నాయకులను నియమించడం జరిగినద. ఆలంనావాజ్ మరియు ఫీరోజ్లిఖాన్, నబిరసూల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధి నాయకత్వంలో దేశంలొనే కాంగ్రెస్ పార్టీ అత్యదిక ప్రజాధరణ పొందు తో ముందుకు సాగడం ప్రజలు గమనిస్తున్నరని. అంద్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్రంలో వై.యస్ షర్మిలారెడ్డి ఎ.పి.సి.సి అద్యక్షురాలుగా నియమకం ఐన తరువాత అన్ని జిల్లాలు తిరుగుతూ జిల్లాల వారిగా బలోపేతం చేయడమే ప్రధాన కారణంగా భావించి మమ్ము లను నియమిస్తూ,ఈ నియమక పత్రాలను అందజేయడం జరగినది. వారి నమ్మకాన్ని .జిల్లా అద్యక్షులు వై మధుసుధన్ రెడ్డి,నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీని ప్రజలలోకి తీసుకెళ్ళి ముందుడి నడుపుతామని హమి ఇస్తు జిల్లాలో మాకు పదవులు ఇచ్చినందుకు రాహుల్ గాంధి కి,రాష్ట్ర అద్యక్షులు వై.యప్ షర్మిలా రెడ్డికి,అనంతపురం జిల్లా అద్యక్షులు వై. మదుసుదన్ రెడ్డి కి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమాం కి, ధన్యావాదాలు తెలిపారు.

# కవి డా: బాలచందర్ ను వరించిన తెలుగుతేజం అవార్డు.

**పెనుగొండ ఆగస్టు 20 ప్రజాజ్యోతి న్యూస్ :** ముప్పదియారు ప్రపంచ రికార్డులు నలకొల్పి అనితర సాధ్యంగా అప్రతిహతంగా వేల కవులు కలిగి తెలుగు భాషా సేవలో వినూత్న రీతిలో సాగిపోతున్న అతి పెద్ద సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సిఈఓ డా.కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 31వ తేదీన శతాధిక జాతీయ కవి సమ్మేళనంలో ప్రముఖ కవి రచయిత గాయకుడు మానవత పూర్వ అధ్యక్షులు ఆస్కా చైర్మన్ డాక్టర్ బాలచందర్ సాదే ను తెలుగు తేజం అవార్డు తో సత్కరించనున్నట్లు ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం ద్వారా ఆహ్వానం అందినట్లు డాక్టర్ బాలచందర్ విలేఖరుల సమావేశంలో తెలియజేశారు. నాలుగు దశాబ్దాలుగా సాహితీ ప్రస్థానం సహస్రాధికంగా కవితలు గేయాలు గజళ్ళు పద్యాలు నానీలు మున్నగు ప్రక్రియల్లో రచనలు చేస్తూ ఆంధ్రోపన్యాసకునిగా గాయకునిగా సాహితీవేత్తగా సామాజికవేత్తగా సేవలందిస్తూ వెయ్యికి పైగా ప్రశంసాపత్రాలు పొంది బెస్ట్ హ్యూమానిటీ అవార్డు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు జాతీయ ఉత్తమ సింగర్ గా బంగారు నంది అవార్డు తెలుగుకీర్తి పురస్కారం మానవత సాహితీ విజ్ఞాన్ పురస్కారం ప్రభుత్వ ఉగాది పురస్కారం అబ్దుల్ కలాం లైఫ్ ఎచీవ్ మెంట్ అవార్డు దుబాయ్ లో స్పందన ఇంటర్నేషనల్ అవార్డు వివిధ కవుల పేర్లతో పురస్కారాలు నాలుగు సార్లు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు అంతర్జాతీయ పురస్కారాలు కవిరత్న కవిశ్రేష్ఠ కళారత్న సాహిత్యభూషణ్ సాహిత్యరత్న విశిష్ట సేవారత్న ఆంధ్రకేసరి సేవారత్న ఉపన్యాసకేసరి అభ్యుదయకవి మున్నగు బిరుదులు పొంది జాషువా శ్రీ శ్రీ గురజాడ గిడుగు కందుకూరి బోయిభీమన్న మున్నగు కవులను ఆదర్శంగా తీసుకుని వారి బాటలో పయనిస్తూ ఎప్పటికప్పుడు సమాజాన్ని జాగృత పరచే రచనలు చేస్తూ ఆస్కా చైర్మన్ తానా జిల్లా కో ఆర్డినేటర్ తెలుగు వెలుగు సాహిత్య వేదిక జిల్లా కన్వీనర్ మానవత అడ్వైజరీ బోర్డు మెంబర్ గా శ్రీ శ్రీ కళావేదిక సభ్యునిగా పలు పదవులు నిర్వహిస్తూ తెలుగు భాష సంస్కృతి కళలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ తెలుగు తేజం అవార్డుకు తనను శ్రీ శ్రీ కళావేదిక సిఈఓ డా.కత్తిమండ ప్రతాప్ జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి ఎంపిక చేసినట్లు బాలచందర్ విలేఖరుల సమావేశంలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయనను యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.కె ఆర్ రాజు తదితరులు అభినందించారు.



# గణపతి నవరాత్రులు నిర్వ హించే కమిటీ సభ్యులు నిబం ధనలు పాటించాలి

ఎస్సై టి. రామకృష్ణ

**తాళ్లపూడి,ఆగస్టు20, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు గణపతి నవరాత్రి సంద ర్భంగా నిర్వహించబోయే ఉత్సవ కమిటీ సభ్యులు పాటించవలసిన నియమ నిబందనలు తీసుకోవలసిన ముందస్తు జాగ్ర త్తలను స్థానిక ఎస్సై.రామకృష్ణ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యా వరణానికి ముప్పు లేకుండా సహజసిద్దంగా మట్టితో తయా రు చేసిన విగ్రహాలకుప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. కమిటీ వారి వివరాలు పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలన్నారు. ఉత్సవాలు ఎన్ని రోజుల నిర్వహిస్తారో నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా పోలీస్ వారికి తెలియజేయా లన్నారు. ప్రయివేట్ స్థలాలు, గ్రామ వార్డు పంచాయతీ కి సంబంధించిన స్థలాలలో వినా యక విగ్రహాన్ని ఏర్పాటు చేయ దలచిన వారు ముందు గా సద రు ప్రవేటు స్థలమైతే స్థల యజ మాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే గ్రామవార్డు పంచా యతీ వారి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. మండల పరిధిలో ప్రధాన రహ దారులకు, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ కు, ప్రజల కు, ఇబ్బంది కలిగే విధంగా విగ్రహాలు పెట్టరా దన్నారు. అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల తదితర శాఖల అనుమ తి తప్పనిసరిగా తీసు కొని నిబంధనలకు అనుగు ణంగా వినాయక చవితి పంది ళ్ళు మండపాలు వద్ద అగ్ని మాపక ఉపకరణాలలో భాగం గాఇసుక మరియు నీటి క్యాన్లనుఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పందిళ్ళు మండపాలు వద్ద శబ్ధ కాలుష్య క్రమబద్దీకరణమరియునియంత్రణ నింబంధనలు పాటిస్తూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమేస్పీకర్లనుఉపయోగించాలని. రాత్రి 10 గం. తర్వాత ఎటువంటిస్పీకర్స్ఉపయోగించరాదన్నారు. మండపాల వద్ద ఉత్సవ నిర్వహకులు విధిగా ఒకరు అయినఉండాలని,దీనికి అందరూ సహకరించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరపాలని కోరారు




# మస్తర్లు,రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

: ఎంపీడీఓ బి కృష్ణమోహన్.



**ఆచంట ఆగస్టు 20 ప్రజాజ్యోతి న్యూస్ :** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ ఉపాధి హామీ సిబ్బందికి క్షేత్ర సహాయకులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉపాధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మస్తర్ లు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే మండలంలో అక్షర ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి 10 మంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ ను గుర్తించాలని, కంపోస్టు పిట్ ల నిర్మాణంకు అర్హులను గుర్తించాలని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయ పనులుకు కూలీల కొరత లేని విధంగా క్షేత్ర సహాయకులు వ్యవసాయ శాఖ, రైతులతో సమన్వయం చేసుకోవాలని తెలియజేశారు .సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ,సిఓ రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ,ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషికి కేంద్రం మద్దతు**

**సమగ్రశిక్షకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్లు నిధులు మంజూరు**

**మంత్రి నారా లోకేష్ ని అభినందించిన బిసి ఉపాధ్యాయ నేత డా. సందే మాధవ రావు**



**గుంతకల్లు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల లను ఉత్తమంగా తీర్చిదిద్ది ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ గురించి అందరూ మాట్లాడుకు నే విధంగా చేస్తామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పానికి కేంద్రం కూడా మద్దతుగా నిలుస్తోంది. సమగ్రశిక్షకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసింది. దేశానికే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ దిక్సూచిగా మారా లనే లక్ష్యంతో పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష వినూత్నమైన కార్యక్రమాలతో ,విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచే విధంగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్షకు కేంద్రం నుంచి నిధులు మంజూరు అయ్యా యి. మంత్రి లోకేష్ చొరవతో నిధుల కేటాయింపు విషయం లో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోందని,మంత్రి లోకేష్ కృషి కారణంగా సమగ్ర శిక్ష,పాఠశాల విద్యాశాఖకు వరుసగా కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు మంజూరయ్యాయి, రాష్ట్రంలో మహనీయు లు కలలు కన్న విధముగా విద్యారంగం పేద మధ్యతరగతి కుటుంబాలలో విద్యాభివృద్ధి జరుగుతుందని విష్ యు ఉపాధ్యాయ నేత డాక్టర్ సందే మాధవరావు పేర్కొంటూ మంత్రి లోకేష్ ని అభినందించారు.

# మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను పరామర్శించిన యువ నాయకులు



**తాళ్లపూడి, ఆగస్టు 20, ప్రజాజ్యోతిన్యూస్** రాష్ట్ర మాజీ మంత్రి కుర సాల.కన్నబాబు తండ్రి కుర సాల.సత్యనారాయణ మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకుని ఆ కుటుంబానికి అత్యంత ఆప్తులు బంధువు లైన నామా. సురేంద్ర కుమార్, సిద్ధన. రాధాకృష్ణ కాకినా డలోని కురసాల నివాసంలో కన్నబాబును పరామర్శించి ఆయన తండ్రి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసు కుని. ఆయన లేని లోటు తీర్చలేనిదని కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం చిత్రపటానికినివాళులర్పించారు

# పసుపు సునామిని తలపించిన గుత్తి పట్టణం గుమ్మనూరు జయరాం గారి ఆధ్వర్యంలో ఘనంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్ గారి ప్రమాణ స్వీకారోత్సవం...




**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు** ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ. జక్కల చెరువు ప్రతాప్ గారి మరియు వైస్ చైర్మన్ శ్రీ. కొట్టం మాలిక్ బాషా గారి మరియు పామిడి మరియు గుత్తి డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం గుత్తి మార్కెట్ యార్డ్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా గుంతకల్లు శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం గారు, జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ గారు మరియు ఎమ్మెల్యే గారి సోదరులు శ్రీ. గుమ్మనూరు నారాయణ స్వామి గారు, గుమ్మనూరు శ్రీనివాసులు గారు మరియు ఎమ్మెల్యే గారి తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ గారు హాజరవడం జరిగింది. ఈసందర్భంగా మొదటగా గుంతకల్లు రోడ్డు నుండి ట్రాక్టర్ లో గుమ్మనూరు జయరాం గారిని ఘనంగా స్వాగతం పలకడం జరిగింది, గాంధీ సర్కిల్ లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారికి భారీ గజ మాల తో మరియు ఆపిల్ గజ మాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది, అక్కడి నుండి వేలాది మంది కూటమి నాయకులు మరియు కార్యకర్తల మధ్యన గుత్తి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీతో వెళ్లి మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ గా శ్రీ. జక్కల చెరువు ప్రతాప్ గారు వైస్ చైర్మన్ గా కొట్టం మాలిక్ బాషా గారు మరియు డైరెక్టర్ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అందులో భాగంగానే యువకుడు అయిన జక్కల చెరువు ప్రతాప్ గారికి అవకాశం కల్పించామని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల్లో కూడా కచ్చితంగా పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు తెలిపారు... ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో రామాయపట్నం పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని,

అందులో భాగంగానే భూములిచ్చిన రైతుల కుటుంబాలకు అండగా ఉంటూ, స్థానిక యువత ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. బుధవారం ఉదయం గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, సబ్ కలెక్టర్ హిమవంశి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.








**ఆగస్టు 20 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతీ యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి వారికి తోడుగా ఉన్నామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇండోసోల్, బిపిసిఎల్ కంపెనీల ఏర్పాటుతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థానికులకు 68మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతినెలా కూడా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. కేవలం భూములు తీసుకున్న కుటుంబాల వారే కాకుండా ఇతరులకు కూడా వారి అర్హత మేరకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు పొందిన వారందరూ కూడా తమ గ్రామాల్లోని మిగిలిన యువతకు అవగాహన కల్పించి వారంతా కూడా శిక్షణ పొంది ఉద్యోగాలకు వచ్చేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రామాయపట్నం పోర్టు ఆధారంగా అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, దీంతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎప్పుడూ తామంతా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. సీఎం అపార అనుభవం, దూరదృష్టితో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌బాబు పాదయాత్ర సమయంలో ఇక్కడి ప్రజలు పనులు లేక దూరప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న విషయాన్ని, ఈ ప్రాంత ప్రజల కష్టాలు స్వయంగా గమనించి ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని ఆనాడే హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు సారథ్యంలో ఈ ప్రాంత రూపురేఖలు సమూలంగా మారి కాకినాడ, విశాఖపట్టణం పోర్టుల తరహాలో రామాయపట్నం పోర్టు ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. త్వరలోనే కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చేందుకు సీఎం హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. వేలకోట్లతో చేవూరులో ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంపెనీ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు ఈ నియోజకవర్గ ప్రజలు జీవితాంతం రుణపడి వుంటారన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పెద్దఎత్తున ఈ కంపెనీలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పరిశ్రమలు రావడం శుభపరిణామని, ఈ మెట్టప్రాంత యువత బంగారు భవిష్యత్‌కు భద్రతతో కూడిన ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే చెప్పారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి మాట్లాడుతూ ఏ దేశంలో చూసినా పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్నచోటే అభివృద్ధి జరిగిందని చెప్పారు. మనదేశంలో కూడా ముంబయి, చెన్నై వంటి మహానగరాల అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ ఉన్న పోర్టులేనని చెప్పారు. మన ప్రాంతం కూడా భవిష్యత్‌లో మంచి అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. మన కుటుంబానికి, మన ఊరికి దగ్గరగా వుంటూ పనిచేసే గొప్ప అవకాశాన్ని స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

**అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి**

స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ, కంపెనీ ఈమెయిల్‌కు గానీ పంపాలని కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు సూచించారు. అభ్యర్థుల అర్హతల మేరకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు కూడా నాలుగు గంటలు వృత్తి నైపుణ్యం పై శిక్షణ ఇస్తామని ఇండో సోల్ కంపెనీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి భారతి తెలిపారు.

**కంపెనీ కార్పొరేట్ ప్రొఫైల్ ను కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు.**

అనంతరం అతిథుల చేతుల మీదుగా చేవూరు, రావూరు, కరేడు, ఏలూరుపాడు గ్రామాల యువతకు ఉద్యోగ నియామాక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె బాలచందర్ కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, స్థానిక గ్రామాల యువతీయువకులు, రైతులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేసే వారికి తగిన గుణపాఠం తప్పదు

- వక్రబుద్ధి గల వ్యక్తి చింతాడ రవికుమార్
- పవిత్రమైన తిరుమలకు మహిళలను తీసుకువెళ్లి దర్శనం చేయిస్తే తప్పుగా చిత్రీకరిస్తావా
- వక్రంగా చూసే వారికి ప్రతీది తప్పుగానే కనిపిస్తుంది
- నీచ రాజకీయాలు చేయడం మానుకోవాలి
- ఎమ్మెల్యే కూన రవికుమార్ పై ఎన్ని ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మరు
- మహిళలను గౌరవించలేని నీకు మహిళలకు సముచిత స్థానం కల్పించే రవికుమార్ కి వ్యత్యాసం చాలా ఉంది
- ప్రిన్సిపాల్ సౌమ్య తో కలిసి వైసిపి చేస్తున్న నీచ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఎమ్మెల్యే కూన రవికుమార్ పై తప్పుడు ఆరోపణలు చేసి నీచ రాజకీయాలకు పాల్పడినవారికి తగిన గుణపాఠం తప్పదని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము అన్నారు.మహిళలను వక్రబుద్ధితో చూసే వైసిపి సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ పొందూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసి విజయానికి కారకులైన మహిళలను ఎమ్మెల్యే రావుకుమార్ తిరుమల దర్శనానికి తీసుకువెళ్లారు.పవిత్రమైన తిరుమల వద్ద ఎమ్మెల్యే తో మహిళలు అందరూ కలిసి తీసుకున్న ఫొటోలను మార్ఫింగ్ చేసి తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడిపై అభిమానంతో తీసుకున్నా ఫోటోలను మీ పార్టీ ఛానల్ లో చూపిస్తే నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. పాదయాత్ర లో జగన్మోహన్ రెడ్డి మహిళలపై చేతులు వేసి ముద్దులు పెట్టాడని అయితే జగన్మోహన్ రెడ్డికి ఆ మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నట్టా అని ప్రశ్నించారు.మహిళలను గౌరవించలేని నీకు మహిళలకు సముచిత స్థానం కల్పించే కూన రవికుమార్ ను విమర్శించే హక్కు అర్హత నీకు లేదన్నారు. కలెక్టర్ ఆదేశాలతో అవినీతికి పాల్పడిన కేజీబీవి ప్రిన్సిపాల్ సౌమ్య పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటే రవికుమార్ ను బాధ్యులు చేసి మీరు చేస్తున్నా నీచ రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు .బదిలీ అయిన ప్రిన్సిపాల్ సౌమ్య బాగోతం తోటి ప్రిన్సిపాల్ లే బయట పెట్టిన అవినీతి సౌమ్య తో రాజకీయం చేయడం సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. అవినీతి రాజకీయాలకు ,అవినీతి చేసే వ్యక్తులకు వైసీపీ నేతలు అండగా ఉంటారు అనడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. కుల రాజకీయాలకు తెరలేపుతూ లేనిపోని ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాస రావు సువ్వారి మధు కొంచాడ అప్పల నాయుడు బాల పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# పత్తికొండ పట్టణంలో రోడ్ల మరోమ్మతులు చేయాలి

సిపిఎం పార్టీ డిమాండ్

**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలో ప్రధాన రహదారులైనటువంటి అంబేద్కర్ సర్కిల్ మరియు గుంటకల్ టు పత్తికొండ బైపాస్ రోడ్డు నందు అలాగే ప్యాపిలి పత్తికొండ చక్రాలు సర్కిల్ నందు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని చాలాకాలంగా రోడ్లు మరమ్మతులు చేయాలని ప్రజలు అధికారులు దృష్టికి తీసుకుపోయిన అధికారులు చల్లడం లేదని సిపిఎం పార్టీ బుధవారం అంబేద్కర్ సర్కిల్ నందు రోడ్డు మరమ్మతులు చేయాలని రాస్తారోకో కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల మరమ్మత్తులు చేయాలని అనేక నియోజకవర్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేయడం జరిగిందని అలాగే పత్తికొండలో ప్రధాన రహదారి కూడలి రోడ్డు దెబ్బతిన్నాయని దీనికి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రతిరోజు స్థానిక ఎమ్మెల్యే తిరుగుతున్న వర్షం వస్తే రహదారి వెంట నీళ్లు నివ్వడం పాదచర్లుచర్లు వాహనదారులు ఇబ్బంది పడుతున్నటువంటి విషయాన్ని గమనించడం లేదని వెంటనే పత్తికొండ పట్టణంలో దెబ్బతిన్నటువంటి రోడ్లు మరమ్మతులు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రామాంజనేయులు హమాలీ వర్కర్స్ నాయకులు ఉరుకుంద మాణిక్యం పాల్గొన్నారు ఆనందు డివైఎఫ్ఐ నాయకులు అల్లిపిర జయ చంద్రారెడ్డి, పిఎన్ఎం నాయకులు రైతు సంఘం నాయకులు పుచ్చకాలమాల రైతు సంఘం నాయకులు ఆదినారాయణ ప్రజానాట్యమండలి కాసన్న పాల్గొన్నారు.




## ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్లకు తీవ్ర నష్టం జరుగుతుంది

. న్యాయం చేసి కుటుంబాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల వేడుకోలు




**తాళ్లపూడి ,ఆగస్టు20, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సులు మా ఆర్థిక పరిస్థితికి తీరని నష్టం కలిగిస్తున్నాయని తాళ్లపూడి గోదావరి న్యూ చైతన్య యూని యన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యూని యన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు వరకు మహిళలు ప్రయాణించాలంటే సమయా నికి బస్సు గాని ఆటో గాని ఏది అందుబాటులో ఉంటే వాటిపై ప్రయాణం చేసేవారనీ కానీ ఆగస్టు 15 వ తారీకు నుండి రాష్ట్రంలో మహిళలకు పలు రకాల బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ డంతో ఉచిత బస్సులకే మహి ళలు ప్రాధాన్యత ఇవ్వడంతో మాకు తీరని నష్టం జరుగు తుందని అన్నారు. ఈ ఉచిత బస్సుల వలన ఆటోలనే నమ్ముకున్న మా గతి ఏం కావా లని ప్రశ్నిస్తున్నారు. కష్టపడి పని చేసుకునే మాలాంటి వాళ్ళ పొట్ట కొట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ప్రభుత్వం న్యాయం చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ఆటో యూని యన్ ప్రెసిడెంట్ తమిర్చి మధు, జొన్నకూటి కిరణ్ కుమార్, కొడమంచిలి విక్టరీ బాబు,దూల.వెంకటరమణ,కొడమంచిలి.బ్రహ్మానందం, కొట్ర రాజేంద్ర, కంభం శివయ్య, హరిపోతు అశోక్ తదితరు లను పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన దైవ కృప సన్నిధి వ్యవస్థాపకులు పాస్టర్ జగదీష్



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** గ్రీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దైవ కృపా సన్నిధి చర్చి ద్వారా ప్రత్తిపాడు మండలం చిన్నశంకర్లపూడి లో ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమాదానికి గురైనటువంటి కుటుంబాలు వారిని పరామర్శించి 6 కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడానికి దేవుడు కృప చూపించారు.. బాధిత కుటుంబాలను పరామర్శించిన కార్యక్రమంలో పాల్గొన్న బుర్రి శ్రీను. చేనిబోయిన సత్తిబాబు. ఏనుగు వీరబాబు. బోధనపు రాంబాబు. ములికి శ్రీను తదితరులు పాల్గొన్నారు


## తక్షణమే స్పందించి బోరు మరమ్మత్తు చేయించిన సర్పంచ్



**తాళ్లపూడి, ఆగస్టు20, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వర పురం గ్రామ పంచాయతీ పరిధి లో గలస్థానిక అరుంధతి పేట లో ఉన్న బోరు పాడయ్యి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి. పరశురామారావు తక్షణమే స్పందించి బోరు మరమ్మత్తులు చేసి24గంటల్లోనే ప్రజలకు నీరు అందించారు. ఈ సందర్భంగా తక్షణమే స్పందించిన సర్పంచ్ కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీటీసీ రావిపాటి. లక్ష్మణరావు మరియు సెక్రెటరీ ఊబా నంది రాజు స్థానిక నాయకులు ఉన్నారు

## గడపగడపకు బిజెపి..





**పాతపట్నం ఆగస్టు 20, ప్రజా జ్యోతి న్యూస్..** కాషాయపు జెండాను ప్రతి ఒక్కరి గుండెలోకి చేర్చేలా సాగుతున్న "సారథ్యం"యాత్ర రాష్ట్ర పర్యటనలో భాగంగా రాష్ట్ర శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ఏడు రోడ్ల కూడలి నుంచి సన్రైజ్ హోటల్ వరకు శోభాయాత్ర సాగింది. అనంతరం కార్యకర్తలతో సమావేశం అయ్యారు. తప్పెడు గుళ్ళు,కోలాటాలు, గిరిజన నృత్యాలతో కళాకారులు ఆకట్టుకున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ నాయకత్వంలో సాగుతున్న ఈ సారథ్యం యాత్ర కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపింది.. భారతీయ జనతా పార్టీని ప్రతీ గడపకు చేరేలా దోహదపడుతుందని బిజెపి పాతపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ సలానా శరత్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాకుళం నగరం అంతా కాషాయ రంగు పూ పులుముకుంది..

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

- పలు వీధుల్లో బ్లీచింగ్ ,క్లోరినేషన్ పనులు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పను చేపట్టారు. ఇందులో భాగంగా పొందూరు మండల కేంద్రంలో పలు వీధులతో పాటు లక్షింపేట గ్రామంలో బ్లీచింగ్ ,క్లోరినేషన్ వంటి పణుకు చేయించారు.పరిశుభ్రతను మెరుగుపరిచి , వ్యాధులు రాకుండా నివారించడానికి బ్లీచింగ్ , క్లోరినేషన్ వంటివి ఉపయోగపడతాయి అని ఈ సందర్భంగా ఈ . ఓ తెలిపారు. ప్రజలు కూడా ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త పారవేయరాదని ,మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్న విషయం ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా పరిశుభ్రత పాటించాలని కోరారు.



# తెలుగు తేజం అవార్డుకు కవి డా.బాలచందర్ ఎంపిక

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పెనుగొండ ఆగస్టు -20 :** 36 ప్రపంచ రికార్డులు నెలకొల్పి అనితర సాధ్యంగా అప్రతిహతంగా వేల కవులు కలిగి తెలుగు భాషా సేవలో వినూత్న రీతిలో సాగిపోతున్న అతి పెద్ద సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆద్వర్యంలో అంతర్జాతీయ సిఈఓ డా.కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 31వ తేదీన శతాధిక జాతీయ కవి సమ్మేళనంలో ప్రముఖ కవి రచయిత గాయకుడు మానవత పూర్వ అధ్యక్షులు ఆస్కా చైర్మన్ డాక్టర్ బాలచందర్ సాదే ను 'తెలుగు తేజం అవార్డు'తో సత్కరించనున్నట్లు ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం ద్వారా ఆహ్వానం అందినట్లు డాక్టర్ బాలచందర్ విలేఖరుల సమావేశంలో తెలియజేశారు. నాలుగు దశాబ్ధాలుగా సాహితీ ప్రస్థానం సహస్రాధికంగా కవితలు గేయాలు గజళ్ళు పద్యాలు నానీలు మున్నగు ప్రక్రియల్లో రచనలు చేస్తూ ఆంధ్రోపన్యాసకునిగా గాయకునిగా సాహితీవేత్తగా సామాజికవేత్తగా సేవలందిస్తూ వెయ్యికి పైగా ప్రశంసాపత్రాలు పొంది బెస్ట్ హ్యూమానిటీ అవార్డు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు జాతీయ ఉత్తమ సింగర్ గా బంగారు నంది అవార్డు తెలుగుకీర్తి పురస్కారం మానవత సాహితీ విజ్ఞాన్ పురస్కారం ప్రభుత్వ ఉగాది పురస్కారం అబ్దుల్ కలాం లైఫ్ ఎచీవ్ మెంట్ అవార్డు దుబాయ్ లో స్పందన ఇంటర్నేషనల్ అవార్డు వివిధ కవుల పేర్లతో పురస్కారాలు నాలుగు సార్లు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు అంతర్జాతీయ పురస్కారాలు కవిరత్న కవిశ్రేష్ట కళారత్న సాహిత్యభూషణ్ సాహిత్యరత్న విశిష్ట సేవారత్న ఆంధ్రకేసరి సేవారత్న ఉపన్యాసకేసరి అభ్యుదయకవి మున్నగు బిరుదులు పొంది జాషువా శ్రీ శ్రీ గురజాడ గిడుగు కందుకూరి బోయిభీమన్న మున్నగు కవులను ఆదర్శంగా తీసుకుని వారి బాటలో పయనిస్తూ ఎప్పటికప్పుడు సమాజాన్ని జాగృత పరచే రచనలు చేస్తూ ఆస్కా చైర్మన్ తానా జిల్లా కో ఆర్డినేటర్ తెలుగు వెలుగు సాహిత్య వేదిక జిల్లా కన్వీనర్ మానవత అడ్వైజరీ బోర్డు మెంబర్ గా శ్రీ శ్రీ కళావేదిక సభ్యునిగా పలు పదవులు నిర్వహిస్తూ తెలుగు భాష సంస్కృతి కళలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ 'తెలుగు తేజం' అవార్డుకు తనను శ్రీ శ్రీ కళావేదిక సిఈఓ డా.కత్తిమండ ప్రతాప్ జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం ప్రధాన కార్యదర్శి టి పార్ధసారధి ఎంపిక చేసినట్లు బాలచందర్ విలేఖరుల సమావేశంలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయనను యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.కె ఆర్ రాజు తదితరులు అభినందించారు



# ప్రభుత్వం అందించే పథకాలను అందించేలా కృషి :

**సొసైటీ చైర్మన్ శాస్త్రి**

**పొలం పై రుణాలు, ఇన్సూరెన్స్ లు, సభ్యుల చేర్పు తదితర అంశాలపై తీర్మానం**

**ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో పథకాలు వర్తింపునకు కృషి**



**ప్రజాజ్యోతి( జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పెనుగొండ, ఆగస్టు- 20 :** లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రైతులకు అందించడంలో పెనుగొండ సొసైటీ చైర్మన్ గా నా వంతు కృషి చేస్తానని పెనుగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం( సొసైటీ) చైర్మన్ నక్క వేదవ్యాస శాస్త్రి అన్నారు. పెనుగొండ సొసైటీ సంఘం రైతులందరికీ మేలు జరిగేలా త్రిసభ్య కమిటీ కృషి చేస్తుందని శాస్త్రి అన్నారు. పెనుగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద బుధవారం ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు పొలంపై రుణాలు, ఇన్సూరెన్సు సభ్యుల పెంపకం పై పలు తీర్మానాలు ఆమోదించినట్లు త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శాస్త్రి మాట్లాడుతూ ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో రైతులందరికీ ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలన్నీ వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేంద్ర మురళి, కానూరు వెంకట సత్యనారాయణ, సొసైటీ సెక్రటరీ సూర్యుడి శ్రీరంగసాయి పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# దోమల వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకోవాలి

**:ఎం.నవ్య జీవన్**

**ప్రపంచ దోమల దినోత్సవం లో భాగంగా దగ్గులూరు, లంకలకోడేరు ప్రదర్శన అవగాహన సదస్సు**

**పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచేలా జాగ్రత్తలు పాటించాలి**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోదూరు, ఆగస్టు - 20 :** దోమల వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకునేలా ప్రజల సహకరించాలని, ముందస్తు జాగ్రత్తలతోనే ప్రాణాంతక వ్యాధులు నివారించవచ్చని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం నవిజీవన్ తెలిపారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకుని లంకలకోడేరు, దగ్గులూరు కాలేజీ ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా నవ్య జీవన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో దోమల పెరగకుండా శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు మాట్లాడుతూ దోమల ద్వారా డెంగ్యూ. మలేరియా. చికెన్ గన్యా. బోధవ్యాధి.మెదడు వాపు వ్యాధి వస్తాయని వీటి భారీ పడకుండా ఇట్టి పరిసరాల్లో, ఫ్రిజ్లు.ఎయిర్ కూలర్లు. కొబ్బరి బొండాలు. టైర్లు.ప్లాస్టిక్ వస్తువులలో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని. ఎవరికైనా జ్వర లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి వైద్య సహాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాలహరిబాబు. పి హెచ్ ఎన్. పి ఎలిజిబెత్, ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్లు ఎస్ కె అమలేశ్వరరావు.జి ఉదయ్ చందర్. ఎస్టిఎస్ కే సత్తిబాబు. స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. ఎల్ టి కే. వరప్రసాద్. ఎం ఎల్ హెచ్ పీ లు. ఏ ఎన్ ఎం లు.ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భముగా జిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖఆధ్వర్యంలోర్యాలీ

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 20 ప్రజా జ్యోతి** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భముగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా మలేరియా అధికారి అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు గువ్వా చెరువుఉర్దూ జిల్లా పరిషత్ హై . స్కూల్ నందు సబ్ యూనిట్ అధికారి జి జయరామయ్య బి.రేఖ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో దోమల నివారణ, ర్యాలీ మరియు ప్రతిజ్ఞచేయడం జరిగినది. వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగీ, చికున్ గునియా, బోధకాలు వంటి వ్యాధులు వస్తాయని,కీటక జనీత వ్యాధులపై అవహహన కల్పించడం జరిగినది, ప్రతి వారం ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా చేయాలని,ఇంటిలో మరియు పరిసరాలలో నిలువనీరు లేకుండా చేయాలని ఆరోగ్య విద్య ద్వారా తెలియచేయడం జరిగినది. ఈకార్యక్రమంలో , సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య బి. రేఖ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యం. మస్తాన్ హెడ్ మాస్టర్ .వి. భుజాగారెడ్డి పి క్రిస్టఫర్. ఓబులేసు హెల్త్ అసిస్టెట్ లు యం ప్రేమిలమ్మ. కె. ఇంద్రజా పంచాయతీ సెక్రటరీ కె. జగదీశ్.ఆశలు పాల్గొన్నారు.



## సూర్యలంకలో మూడు రోజుల బీచ్ ఫెస్టివల్

సెప్టెంబర్ 27న సీఎం చంద్రబాబు శంకుస్థాపన కార్యక్రమం



**బాపట్ల ఆగస్టు 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌లో సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల బీచ్ ఫెస్టివల్ జరగనుంది. కలెక్టర్ జె. వెంకట మురళి బుధవారం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత-నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ సందర్శకులను అలరించనున్నాయి. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై, 97 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో సూర్యలంక జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటంలో నిలిచిపోతుందని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇన్చార్జ్ జెసి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఏవో మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మిగతా అధికారులు పాల్గొన్నారు.

## పాతపట్నం నియోజకవర్గంలో ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టండి...

ఎమ్మెల్యే ఎంజీఆర్

**టెక్కలి ఏడి గారితో సహా 5 మండలాల ఏవోలతో అత్యవసర సమావేశం ఏర్పాటు..**

**ఎరువుల కొరతపై రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే ఎంజీఆర్..**



**పాతపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గంలో రైతులకు ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందించాలని పాతపట్నం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు వ్యవసాయ శాఖాధికారులకు ఆదేశించారు పాతపట్నం నియోజకవర్గంలో ఎరువులు కొరతరుల పైన,రైతులు సమస్యల పైన రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు తోను,అలాగే జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో ఫోన్ లో మాట్లాడి పాతపట్నం నియోజకవర్గంలో ఎరువులు కొరత లేకుండా చూడాలని విన్నవించారు కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయ శాఖ ఏడి తో పాటుగా ఐదు మండలాల వ్యవసాయ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రెబల్ స్టార్ కృష్ణంరాజు,ప్రభాస్ అభిమాన సంఘం

**అధ్యక్షుడు ఏ.బి.గోవిందరావు కుమార్తె నిశ్చితార్థంలో పాల్గొన్న బి.నారాయణమూర్తి..**



**పాతపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి న్యూస్** అఖిల భారత కృష్ణంరాజు అభిమాన సంఘం , అఖిల భారత యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమాన సంఘం అధ్యక్షుడు ఏ.బి. గోవిందరావు దంపతుల కుమార్తె చిరంజీవి కుమారి సాహిత్య నిశ్చితార్థం చిరంజీవి గణేష్ తో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు మహానగరంలోని అత్యంత విలాసవంతమైన అన్వయ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగిన నిశ్చితార్థ శుభ కార్యక్రమములో నూతన వధూవరులను ఆశీర్వదించడానికి విచ్చేసిన సినీ కళామతల్లి ముద్దుబిడ్డ రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్రీమతి శ్యామలాదేవి వారి పెద్ద కుమార్తె గోపి కృష్ణ మూవీస్ నిర్మాణ సంస్థ విజయ రథసారథి చిరంజీవి కుమారి ప్రషీద తో సమాజ సేవకుడు, అఖిల భారత కృష్ణంరాజు అభిమాన సంఘం సభ్యుడు బి.నారాయణ మూర్తి పాల్గొన్నారు..

## పాతపట్నం నూతన వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్..

?? పాతపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిన్నింటి గౌరమ్మ, వైస్ చైర్మన్ గా మడ్డు రామారావు, పాలకమండలి సభ్యుల ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం...





**పాతపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం వ్యవసాయ మార్కెట్ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రివిలేజ్ కమిటీ మెంబర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి చేయాలని రైతులు పండించిన చింత,వేరుశనగ,వక్క,మిర్చి పంటలకు స్థానికంగానే మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి మార్కెట్ యార్డ్ అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో 2 కోట్లకుటోకరా . భార్యాతో కలిసి పరారైన సదరు వ్యక్తి

.లబోదిబోమంటున్నభాదితులు
.తిరుగుడుమెట్టలో కలకలం

**తాళ్లపూడి, ఆగస్టు20, ప్రజాజ్యోతిన్యూస్** తాళ్లపూడి మండలం తిరుగు డు మెట్ట గ్రామం లో చిట్టీల వేస్తూ కిరణ వ్యాపారం సాగిస్తు న్నబెల్లంకొండ.సత్యనారాయణ అనే వ్యక్తి భార్య తో సహా కలిసి పరారయ్యారు దీనితో ఆ గ్రామంలో చిన్న పెద్ద కుటుంబాల ప్రజలు లబో దిబొ మంటూ ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. కష్టపడి రూపాయి రూపాయి పోగు చేసుకుని చీటీలు వేశామని డబ్బులు దాచుకున్న వారు గగ్గోలు పెడుతూ రోడ్డెక్కటం మొత్తం మీద గ్రామం అంతా గంధర గోళం గా మారింది. వడ్డీ వస్తుం దని కొంత మంది ఒకరికి తెలి యకుండా ఒకరు బెల్లంకొం డ.సత్యనారాయణకు అప్పులి చ్చామని, చిట్టి పాడుకున్నా డబ్బునివ్వలేదని పలువురు మహిళలుసైతంవాపోతున్నారు.బాకిలవాళ్ళువేధిస్తున్నారని భయం తో ఊరు వదిలి వెళ్లి పోతున్నట్లు, ఒక ఉత్తరం వ్రాసి



వెళ్లిపోయారనిసమాచారం. పూర్తి వివరాలు సేకరిస్తున్న పోలీసులు ఇంటి తాళం వేసి ఉందని ఇంట్లోకి వెళితే మరికొన్ని విషయాలు తేలిసే అవకా శం ఉందని తెలుస్తోంది. ఊరు వదిలి పోయిన బెల్లంకొండ. సత్యనారాయణకు ఇద్దరు కుమారులుండగా ఒకరు లండన్, మరొకరు హైద్రాబాద్ లో ఉద్యోగాలు చేస్తున్నట్లు సమాచారం

# అధిక దిగుబడులు పొందేలా యాజమాన్య పద్ధతిలో పాటించాలి

:సొసైటీ చైర్మన్ సత్తిబాబు
పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు సూచనలు ఇచ్చిన సత్తిబాబు
లాభసాటి దిశగా సాగులో రైతులు సాంకేతికతను అందుపుచ్చుకోవాలి

**ప్రజాజ్యోతి న్యూస్, పెనుగొండ, ఆగస్టు- 20:** వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందే దిశగా రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని పెనుగొండ మండలంలోని ఇలపర్రు వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘ చైర్మన్ కేతా సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటించాలని, సాంకేతిక



పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్విని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాతపాటి రామరాజు, అడ్డగళ్ళ వెంకటేశ్వరరావు, పాతపాటి సూర్యనారాయణ రాజు, రుద్రరాజు శీను రాజు, పాతపాటి భాస్కరరాజు, ఆర్టికల్చర్ అసిస్టెంట్ శ్రీదేవి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సోమేశ్వర స్వామి ఆలయం ఛైర్మన్‌గా బూర్లె రామ సుబ్బారావు నియామకం

పార్టీకి కష్టపడి వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడికి పదవి వరం

**బాపట్ల ఆగస్టు 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానం (పెద్ద శివాలయం) ఛైర్మన్‌గా బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, గుంటూరు జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు, రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు బూర్లె రామ సుబ్బారావు నియమితులయ్యారు.సామాజిక సేవ, వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసిన బూర్లె రామ సుబ్బారావు ఎప్పటినుంచో పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ వెన్నుదన్నుగా నిలిచారని సహచరులు పేర్కొన్నారు. ఆయన నియామకం పార్టీ శ్రేణులలో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా రామ సుబ్బారావు మాట్లాడుతూ,ఈ పదవి వరం నాకు లభించడం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కృషి, విశ్వాసానికి నిదర్శనం. ఆయనపై నాకు ఉన్న గౌరవం, కృతజ్ఞతలు ఎన్నటికీ మరువలేనివి. సమాజానికి, భక్తులకు, దేవస్థాన అభివృద్ధికి నేను అంకితమై పనిచేస్తాను అని ధన్యవాదాలు తెలిపారు.
బాపట్లలో ప్రముఖ వ్యాపార, సామాజిక వర్గాల నాయకులు, యువత, పార్టీ కార్యకర్తలు ఈ నియామకాన్ని హర్షిస్తూ రామ సుబ్బారావుకు అభినందనలు తెలియజేశారు.



# పోలవరం నిర్వాసితులకు ఉపశమనం...

ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు బదిలీ సమస్యకు పరిష్కారం.
ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితం.

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 20** పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపు మండలాల నుంచి పునరావాసం కోసం నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని జాబ్ కార్డుల బదిలీ విషయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించారు.పోలవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఇటీవల జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వద్ద పలువురు నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పాత గ్రామాల్లో ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలకు బదిలీ జరగకపోవడంతో పనులు దొరకక తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు.తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ జిల్లా పరిషత్ సీఈవోతో పాటు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిర్వాసితులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకే జాబ్ కార్డులు మంజూరు అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై సీఈవో సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని బదులిచ్చి ఆ దిశగా చర్యలు ప్రారంభించారు. ఈ ప్రక్రియ ద్వారా నిర్వాసితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.పాత గ్రామంలో జాబ్ కార్డు ఉన్నవారు, కొత్త ప్రదేశంలో లేక ఇబ్బందులు పడుతున్నవారు



తమ ప్రాంత ఎంపీడీవోను వెంటనే సంప్రదించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో నిర్వాసితులకు సూచించారు. పాత గ్రామం, ప్రస్తుత నివాస ప్రదేశ వివరాలు, ఆధార్ కార్డు లేదా సంబంధిత ఆధార పత్రాలు 15 రోజుల వ్యవధిలో సమర్పించాలని, పూర్తి సమాచారం అందిస్తే అధికారులు పరిశీలించి, జాబ్ కార్డు ఇప్పుడు ఉన్న ప్రదేశానికి బదిలీ చేస్తారని ఎంపీ తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు.వినియోగించుకోవలసిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.పోలవరం నిర్వాసితులు ఇకపై ఉపాధి అవకాశాల విషయంలో ఇబ్బందులు పడకూడదని, ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫలాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చేరేలా తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడుదాం జేసీ పిలుపు

మత్తు పదార్థాల సరఫరా చేస్తే కఠిన చర్యలు



**బాపట్ల ఆగస్టు 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, నివారణ చర్యలపై కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జీ. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ యువతను డ్రగ్స్ ముప్పు నుంచి రక్షించడం అందరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. పోలీస్, ఎక్సైజ్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గుంటూరు ఇంటెలిజెన్స్ బ్యూరో అదనపు ఎస్పీ బి. ఫణిరాజు శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యాప్తి యువత జీవితాలను నాశనం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రైన్లు, బస్ స్టాండ్లు, పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు, గంజాయి తరలింపుపై కఠిన నిఘా కొనసాగించాలని ఆయన పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు గ్లోరియ, చంద్రశేఖర్, రామలక్ష్మి, మేజిస్టీరియల్ సూపరింటెండెంట్ మల్లికార్జునరావు, క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఇతర అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

## పాతపట్నం నియోజకవర్గం ఐటీడీపీ కన్వీనర్ గా కే.టి.రామారావు..



**పాతపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం ఐటీడీపీ కన్వీనర్ గా కూర్మాపు రామారావును నియమించిన పాతపట్నం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అలాగే ఎమ్మెల్యే గారు తన సొంత నిధులతో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పనిచేస్తానని తెలిపారు అలాగే ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలపై వాస్తవాలను సాంఘిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తానని అన్నారు

## నేడు మండల సర్వసభ్య సమావేశం



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పోడూరు, ఆగస్టు -19 :** పోడూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 21 వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు పోడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం సమావేశం మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మంగ కుమారి తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం మండలంలో సమస్యల పరిష్కారానికి వేదికే ఈ సమావేశం అన్నారు. మండలంలో జరిగే అభివృద్ధి పనులకు తీర్మానాల ఆమోదించడానికి ఈ సమావేశం వేదికని, కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని పాత్రికేయులకు మంగకుమారి తెలిపారు.

## వాల్ పోస్టర్ను విడుదల చేసిన తుగ్గలి మండలం సిపిఐ నాయకులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** చలో ఒంగోలు సిపిఐ రాష్ట్ర మహాసభ ఆగస్టు 23న ఒంగోలులో జరుగుతుంది వాల్ పోస్టర్ను విడుదల చేసిన తుగ్గలి మండలం సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నబి రసూల్ గారు తుగ్గలి మండలం సిపిఐ కార్యదర్శి సుల్తాన్ గారు తుగ్గలి మండలం సహాయ కార్యదర్శులు సూరారెడ్డి హనుమేష్, సిపిఐ గ్రామాల కార్యదర్శి చింపిరి రంగన్న రంగడు రామిరెడ్డి లాలప్ప చిరంజీవి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## గుంటూరులో 30, 31న ఐఎల్ఏ రాష్ట్రస్థాయి సమావేశం

ప్రత్తిపాడు బార్ అసోసియేషన్‌లో గోడపత్రిక ఆవిష్కరణ




**అన్నవరం ఆగస్టు 20 ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్వి ప్రసాద్** ప్రత్తిపాడు, ఆగస్టు 20: గుంటూరులో ఈ నెల 30, 31 తేదీలలో జరగనున్న ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఏ) రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని న్యాయవాదులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు బార్ అసోసియేషన్‌లో ఐఎల్ఏ గోడపత్రికను సంఘ అధ్యక్షులు రాజాల చిట్టీ బాబు ఆవిష్కరించారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం వినిపించడానికి ఇలాంటి వేదికలు అవసరమని మాజీ అధ్యక్షులు చిట్టం శెట్టి పుల్లయ్య అన్నారు. న్యాయవాదులపై దాడులు జరగకుండా కఠిన చట్టాలు అవసరమని మాజీ బార్ అధ్యక్షులు చలంకూరి రామకృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లింగంపల్లి శివ, పలివెల నాగేంద్ర, ఐఎల్ఏ ప్రత్తిపాడు శాఖ అధ్యక్షుడు రాయి శ్రీనివాసరావు, జి.గటాల కిషోర్, అశోక్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూలు నందు అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆకస్మిక తనిఖీ





**రామాపురం ఆగస్టు 20 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలను అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.వి.ఎన్. కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీచింగ్ మరియు నాన్- టీచింగ్ సిబ్బంది ఇన్ టైమ్ అవుట్ టైమ్ హాజరు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల పరిశీలన మరియు ఉపాధ్యాయులుతో ముఖాముఖి, విద్యాశక్తి క్లాసుల పనితీరు, ఎంసెట్, జెఈఈ, నీట్ తరగతుల నిర్వహణ, ఎన్ ఎంఎస్ఎస్ క్లాసుల నిర్వహన గురించి సమీక్షించారు. అనంతరం స్టాఫ్ మీటింగు నిర్వహించి విద్యార్థుల నమోదు శాతము, హాజరు శాతము మరియు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజనము మరియు ఆదర్శ పాఠశాల వసతిగృహ పరిశీలన చేశారు. ఈ భోజనము, స్టాకు, వంటగదులు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ శ్యామల దేవి ఉపాధ్యాయులు మరియు వసతి గృహం వార్డెన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమలను నియంత్రించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం

సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి

**బద్వేల్ ఆగష్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)** దోమలను నియంత్రించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యమని సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ పట్టణంలో బుధవారం, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ మరియు డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ గురుకులంలో ప్రపంచ దోమల దినోత్సవం లో భాగంగా పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ,నిర్వహించి, విద్యార్థిని విద్యార్థులచే ,ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్,సర్,రోనాల్డ్ రాస్ అను వైద్య శాస్త్రవేత్త, మలేరియా పారాసైట్ జీవిత చక్రాన్ని పరిశోధన చేసి 1897 సంవత్సరం దోమ యొక్క జీర్ణాశయ ఇతర ప్రేగులలో మలేరియా పరాన్న జీవిని కనుగొని, మలేరియ దోమ ద్వారా, ఆరోగ్య వంతులయిన మానవులకు వ్యాప్తి చెందుతుందని రుజువు చేయడం జరిగిందన్నారు 1902 లో వైద్యశాస్త్రంలో నోబుల్ బహుమతి పొందడం జరిగిందన్నారు. భారతీయ వైద్య రంగంలో 25 సంవత్సరాలుగా పని పూర్తి చేసిన వ్యక్తి అన్నారు. దోమలను వృద్ధి చెందే ప్రదేశాలను పూర్తిగా తొలగించాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' పాటించాలన్నారు. మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా , మెదడు వాపు వ్యాధి, వంటి వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి దోమలు లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రజల అందరి భాగ స్వామ్యం తోనే, దోమలను అదుపు చేయగలమని తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత దోమలు లేని సమాజాన్ని నిర్మిద్దాం, దోమలను అంతముందిస్తాం,' ఫ్రైడే డ్రై డే' లను పాటిస్తాం అనే నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి శరత్ చంద్ర, హెడ్మాస్టర్ గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ భానుమతి, సూపర్వైజర్ శివరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు జనార్దన్ రావు, శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయ,ఉపాధ్యాయనీలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయండి






ప్రజా సమస్యలను నిర్దిష్ట కాల పరిమితిలోగా పరిష్కరించండి

రెవిన్యూ అంశాల శిక్షణా కార్యక్రమంలో దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన విజ్ఞప్తులు, భూముల రీ సర్వే, భూమి రికార్డుల శుద్ధి, రికార్డుల అప్డేషన్ తదితర రెవెన్యూ అంశాల్లో అధికారులు నిబద్ధతతో వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి శుభ ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి భూ అక్రమణల నివారణ, ప్రజలతో వ్యవహరించే విధానం పాత భూ వివాదాల పరిష్కారం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అంశాలపై కీలక సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వీఆర్వోలు, తాసిల్దారులు, ఆర్డీఓలను ఆదేశించారు. ప్రతిరోజూ రెవెన్యూకు సంబంధించిన పనుల్లో కొంత గ్యాప్ కనిపిస్తోందని, సరైన పరిజ్ఞానం లేకపోవడం, తెలుసుకోవాలన్న జిజ్ఞాస లోపించడం వల్ల ఆలస్యాలు జరుగుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. నూతన మార్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేసుకుని త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన సమస్యల పరిష్కారంపై ఎన్నో మార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది వీఆర్వోల్లో మార్పు కనిపించడం లేదన్నారు. అర్జీలు మన చేతిలో ఉన్నప్పటికీ వాటిని క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే సులభంగా పరిష్కార మార్గాలు కనిపిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక వీఆర్వోను కేటాయించినప్పటికీ గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఇబ్బందులు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. జిల్లాలో రీ సర్వే, జాయింట్ ఎల్పీఎంల సమస్యలు అనేకం పెండింగ్ లో ఉన్నాయని, దీంతో 965 కుటుంబాలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. సంబంధిత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడ అందడం లేదని కలెక్టర్ తెలిపారు. వెబ్ ల్యాండ్ ఆధారం చేసుకుని భూములు ఎవరి పేరుమీద ఉన్నాయో, ఆ భూముల్లో ఎవరున్నారు అన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. భూ సమస్యలను సరిగా పరిష్కరించకపోవడం వలన పిజిఆర్ఎస్‌లో అనేక దరఖాస్తులు వస్తున్నాయని, ఈ అంశంపై సిసిఎల్ఏ కూడా సీరియస్‌గా ఉందని కలెక్టర్ తెలిపారు. కోర్టు వివాదాలు, పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు మినహా ఇతర భూ వివాదాల పరిష్కారంలో అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిబంధనల ప్రకారం నిబద్ధతతో పనులు చేయాలని ఆయన ఆదేశించారు .వీఆర్వోలు తమ పనితీరును మెరుగుపరుచుకుని క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి పూర్తిస్థాయి విచారణ చేపట్టి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు ఎవరి పని వాళ్ళు చేసుకుంటూ సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలన్నారు. రస్తావివాదాలపై కూడా అనేక అర్జీలు వస్తున్నందున గ్రామ సర్వేయర్లు జాగ్రత్తగా వ్యవహరించి పారదర్శక చర్యలు తీసుకోవాలని. కలెక్టర్ ఆదేశించారు. ఇకపై రెవెన్యూ అంశాలపై ఆడిట్ నిర్వహిస్తామని, లోపాలు బయటపడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. వాగులు, వంకలు, ఇతర ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటిని పరిరక్షించడం రెవెన్యూ అధికారుల బాధ్యత అని ఆయన ఆదేశించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి మరియు భూ అక్రమణల నివారణ, ప్రజలతో వ్యవహరించే విధానంపై పాత భూ వివాదాల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి, రికార్డుల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడం, సమస్యలను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించడంపై దృష్టి సారించే అంశాలపై శిక్షణ నిచ్చారు.

## ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకు ప్రమాదకరం




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకు ప్రమాదకరం అంటూ ఆమదాలవలస మున్సిపాలిటీ లో మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో శానిటేషన్ , ఎన్విరాన్ మెంట్ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ప్లాస్టిక్ రైడ్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస మున్సిపాలిటీలో సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ షాప్స్ పై దాడి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న పెద్ద సమస్యల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఒకటన్నారు. ప్లాస్టిక్ పదార్థాలు సులభంగా చెడిపోవని,వందల ఏళ్ళ పాటు అలాగే ఉండిపోతాయన్నారు. వీటి వల్ల భూమి, నీరు, వాతావరణం తీవ్రంగా కలుషితం అవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్లాస్టిక్ రైడ్ ద్వారా సమాజంలో ఒక మార్పు తీసుకురావచ్చానన్నారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తే, పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు.

## అన్నవరంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**అన్నవరం ఆగస్టు 20 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఈ నెల 22వ తేదీ ఉదయం 8 గంటల నుంచి నిత్య కళ్యాణ మండపంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడనున్నాయి. ఈ వ్రతంలో పాల్గొనదలచిన మహిళా భక్తులు కొబ్బరికాయ, ఆరటి పండ్లు, విడి పూలు తెచ్చుకోవాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## నీటి కుంటలో ఈతకు వెళ్లి ఆరుగురు చిన్నారులు మృతి



**ప్రజా జ్యోతి ఆస్పరి** విషాద ఘటన చోటు చేసుకుంది. నీటి కుంటలో ఈతకు దిగి ఆరుగురు చిన్నారులు మృతి చెందారు. ఆస్పరి మండలం చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు గ్రామ శివారులోని కొండ ప్రాంతంలో ఉన్న కుంటలో ఈత కొట్టేందుకు వెళ్లారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా నీరు చేరింది. ఈ క్రమంలో కుంటలో ఈతకు దిగిన విద్యార్థుల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో విద్యార్థి గ్రామంలోకి వెళ్లి ప్రమాదం విషయం తెలిపాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## శంకవరం లో 429 కేజీల పీడీఎస్ బియ్యం స్వాధీనం



**అన్నవరం ఆగస్టు 19 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శంకవరం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్తిపాడు సీఐ, అన్నవరం ఎస్ఐ, సివిల్ సప్లై అధికారులతో కలిసి నిర్వహించిన దాడిలో కాళ్ల సత్యనారాయణ (65) రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసిన 429 కేజీల (11 బస్తాలు, విలువ రూ.19,734) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సదరు బియ్యాన్ని స్థానిక షాపుకు అప్పగించి రసీదు తీసుకున్నారు. నిందితుడిపై కంట్రోల్ ఆర్డర్ 2018 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వపై కఠిన చర్యలు తప్పవని ప్రత్తిపాడు సీఐ హెచ్చరించారు.

## శక్తి యాప్ ఉపయోగించే విధానం, ప్రయోజనాలపై మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అవగాహన


మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శంకర మల్లయ్య గారు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 20 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శంకర మల్లయ్య గారు శక్తి టీం బృందాల తో కలిసి రాయచోటి పట్టణంలో ఓ ప్రైవేటు కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుత చట్టాలపై, శక్తి యాప్, మాదక ద్రవ్యాల వల్ల యువత చెడు నడత గురించి, రోడ్డు సేఫ్టీ మహిళల పట్ల జరిగే నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సంధర్భంగా మహిళా పోలీస్ ఇన్స్పెక్టర్ జి.శంకర మల్లయ్య గారు మాట్లాడుతూ.. ప్రస్తుత చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి క్లిష్ఠ పరిస్థితులు వచ్చినా భయపడకుండా ఎదుర్కొనేలా సిద్ధం కావాలని, మహిళలకు ఉపయోగపడే చట్టాల గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.శక్తి యాప్ వాటి ప్రయోజనాలు ,శక్తి టీమ్ జిల్లాలో ఏ విధంగా పనిచేసేవిధానం గురించి వివరించారు.ఏదైనా ఆపద వచ్చినప్పుడు మహిళలు తమను తాము రక్షించుకునే

# మాజీ మంత్రి వర్యులు శ్రీ పసుపులేటి బ్రహ్మయ్య గారి వర్ధంతి సందర్భంగా బ్రహ్మయ్య జీవితం ఆదర్శవంతం

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 20 ప్రజా జ్యోతి** పసుపులేటి బ్రహ్మయ్య ఉభయ తెలుగు రాష్ట్రాలలో చాలా సుపరిచితమైన పేరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా , రెండు పర్యాయాలు శాసన సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. బ్రహ్మయ్య జీవితాంతం స్ఫూర్తిధాయకమైన, ఆదర్శవంతమైన జీవితం గడపడం గమనార్హం. ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలం నందలి పొత్తపి అనే కు గ్రామంలో పసుపులేటి వీరయ్య, సుబ్బమ్మ అనే దంపతులకు సాధారణ వ్యవసాయ కుటుంబంలో జనవరి 13 వ తేదీ 1956 లో బ్రహ్మయ్య జన్మించారు. బ్రహ్మయ్య జన్మించిన కేవలం రెండు సంవత్సరాలకే వారి తండ్రి స్వర్గస్తులయ్యారు. అప్పటి నుంచి బ్రహ్మయ్య ను వారి తల్లి పెంచి పెద్ద చేసి విద్యాబుద్దులు నేర్పింది. బ్రహ్మయ్య గ్రాడ్యుయేషన్ అయిన వెంటనే కడపలోని సవాని అనే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలో సాధారణ ఉద్యోగిగా తన జీవితాన్ని ప్రారంభించారు. ఉద్యోగం చేసుకుంటూనే మైనింగ్ వ్యాపారంలోకి ప్రవేశించి రాతినారను సరఫరా చేయడం ప్రారంభించారు. వ్యాపార రంగంలోకి ప్రవేశించిన ఆనతి కాలంలోనే పులివెందుల నియోజక వర్గంలో ఆజ్ బెస్టాస్ మైన్స్ (రాతినార) ను లీజుకుతీసుకున్నారు. మైన్స్ కు అనుభందంగా కడప సమీపంలోని భాకరాపేట వద్ద పల్వరైజింగ్ మిల్లును ఏర్పాటు చేశారు. ట్రాన్స్ పోర్ట్ కొరకూ అనేక వాహనాలు స్వయంగా కొన్నారు. అదేసమయంలో ఇంతింతై వటుడింతై అనే విధంగా ఆంధ్రా ఆజ్ బెస్టాస్ అనే కంపెనీ పేరుతో ఒక వ్యాపార సామ్రాజ్యాన్ని నెలకొల్పి వందలాధి మందికి వివిధ రకాల ఉపాధి, ఉద్యోగాలు కల్పించారు. దీంతో బ్రహ్మయ్య ఆర్థికంగా అత్యున్నత స్థాయికి చేరుకోవడం విశేషం. చిన్న స్థాయినుంచి స్వయంకృషితో పైకివచ్చిన బ్రహ్మయ్య పేదల కష్టాలుతెలిసిన వ్యక్తిగా దేవాలయాలకు, పాఠశాలలకు, పేద విధ్యార్థుల చదువులకు, పెండ్లిళ్లకూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అప్పట్లోనే పసుపులేటి ట్రస్ట్ ను ఏర్పరచి లక్షలాది రూపాయలు విరాళంగా ఇవ్వడం గమనార్హం. ఈ సామాజిక సేవా తత్పరతను పరిగణి లోకి తీసుకుని 1993 లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఉత్తమజాతీయ సేవా రత్న పురస్కారంతో బ్రహ్మయ్య ను సత్కరించడం గొప్పపరిణామం. దీనిని గమనించిన అప్పటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందమూరి తారకరామారావు 1994 లో బ్రహ్మయ్యను పిలిపించుకుని రాజంపేట నియోజకవర్గ శాసనసభ టికెట్ కేటాయించారు. ఆ ఎన్నికల్లో గెలడంతో బ్రహ్మయ్యకు మొదటి పర్యాయమే రామారావు తన మంత్రి వర్గంలో స్థానం కూడా కల్పించారు. 1994, 1999 లలో రెండు పర్యాయాలు రాజంపేట నియోజక వర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున బ్రహ్మయ్య ప్రాతినిధ్యం వహించారు. 2004 సాధారణ,2012 ఉప ఎన్నికల్లో అదే రాజంపేట నియోజకవర్గం నుంచి టిడిపి తరపున ఓటమి పొందారు. శాసనసభ సభ్యునిగా ఉన్న ఆ దశాబ్ద కాలంలో అభివృద్ధికి మారుపేరుగా బ్రహ్మయ్య తన బాధ్యతలు నిర్వర్తించారు. రాజంపేట నియోజక వర్గంలో బ్రహ్మయ్య తన హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మారుమూల గ్రామలతో పాటూ గ్రామ గ్రామానా ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉండడం అభినందనీయం. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మానస పుత్రిక అయిన జన్మభూమి కార్యక్రమాన్ని రాష్ట్రంలో అత్యుత్తమంగా అమలు చేసిన వ్యక్తిగా బ్రహ్మయ్యను 'జన్మభూమి పురస్కారం' తో 1992 లో సత్కరించారు. అదేవిధంగా 1993 లో 'నీరు-మీరు' పురస్కారంతో నారా చంద్రబాబు నాయుడు బ్రహ్మయ్యను సత్కరించడం గమనార్హం. సుమారు 25 సంవత్సరాలకు పైగా తెలుగుదేశం



పార్టీలో చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు. వ్యాపార పరంగా, రాజకీయంగా జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చవి చూసిన బ్రహ్మయ్య ఆగష్టు 21 వ తేదీ 2019 వ సంవత్సరం అనారోగ్యంతో మరణించారు. ఆర్ధికంగా, రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగినా బ్రహ్మయ్య మాత్రం చాలా నిరాడంబరునిగా మద్య తరగతి జీవితాన్నే చివరి వరకు గడపారు. చిన్న, పెద్ద, పేద, గొప్ప,అనే తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా బ్రహ్మయ్యను బెడ్ రూంలో , డైనింగ్ రూమ్ లో ఎక్కడంటే అక్కడ కలిసి ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేవారు. అందువలననే ఈనాటికీ రాజంపేట నియోజక వర్గంతో పాటూ ఉమ్మడి కడప జిల్లా ప్రజలలో బ్రహ్మయ్య బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా చిరస్థాయిగా స్థానం సంపాదించారనడంలో ఎటువంటి సందేహంలేదు.

# బోధనకు దూరం చేసేందుకే పరీక్షా విధానంలో మార్పులు

-యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఆరోపణ.

**బద్వేల్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసేందుకే పరీక్ష విధానంలో మార్పులు చేపట్టి, బుక్ లెట్ అసెస్మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టారని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఆరోపించారు. బుధవారం ఉదయం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈఓ షేక్ శంషుద్దీన్ ను కలిసి ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి పూర్తిగా మినహాయించాలని, ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల విధానాన్ని పాత పద్ధతిలోనే నిర్వహించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేశారని, ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసర మంటూ యాప్ లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ ఒత్తిడి సరేసరని, యాప్ ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్ లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారని క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేక పోతున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన ఫార్మేటివ్ అసెస్మెంట్లో సిలబస్ లో లేని ప్రశ్నలను ఇచ్చి విద్యార్థులను గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టడంతో పాటు మా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు పరీక్షల్లో రావనే అపవాదు వస్తున్నదని తెలిపారు.ఒకటో తరగతి విద్యార్థులు పేరాగ్రాఫ్ చదివి ప్రశ్నలకు జవాబులు తెలియజేయమనడం వారి



స్థాయిని దృష్టిలో ఉంచుకోకుండా వ్యవహరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అందజేసిన అసెస్మెంట్ పుస్తకాలలో విద్యార్థుల కన్నా ఉపాధ్యాయులకే ఎక్కువ రాత పని ఉండేవిధంగా తయారు చేశారని, వందల మంది విద్యార్థులు ఉన్నచోట ఒక ఉపాధ్యాయుడు ఇలాంటి కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో అర్థం కాని గందరగోళ పరిస్థితులలో ఉపాధ్యాయులు పూర్తిగా బోధనకు దూరమవుతున్నారని తెలిపారు. పరీక్షలు విద్యార్థులు రాస్తున్నారా? ఉపాధ్యాయులు రాస్తున్నారా? అన్న ప్రశ్న నేడు పాఠశాలల్లో నెలకొని ఉందని, అసంబద్ధ నిర్ణయాలతో ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చడం సరికాదని, విద్యా రంగంలో ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో ఉపాధ్యాయులు బోధనకు పూర్తిగా దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. పరీక్ష విధానం పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ నాయకులు సుబ్బారావు, వీరనారాయణ, గోపీనాథ్, శివకుమార్ రాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లు లో రాజీవ్ గాంధీ 81వ జన్మదిన వేడుకలు.





పాల్గొన్న కే.బీ.ఆర్ నాయుడు
రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా అత్యుత్తమ సేవలను అందించారు.
తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళుతున్న తనయుడు రాహుల్ గాంధీ.

**పాలకొల్లు ఆగస్టు 20 ప్రజాజ్యోతి ప్రతినిధి :** దివంగత భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 81వ జన్మదిన వేడుకలను బుధవారం పాలకొల్లు గాంధీ భవన్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు,2024 నర్సాపురం పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, స్టేట్ ఫార్మ్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఫార్మర్ చైర్మన్ కే.బీ.ఆర్ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా అత్యుత్తమ సేవలను అందించారని కొనియాడారు.18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా ప్రధాని రాజీవ్ కు దక్కుతుందన్నారు.మహిళకు ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కల్పించి, మహిళ రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత అంటే ఏమిటో రుజువు చేశారని అన్నారు.అదేవిధంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళుతున్నారని అన్నారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు.అనంతరం పాలకొల్లు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పళ్ళు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు,పాలకొల్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కొర్ర గింజల హరికరణ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు .పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి 4 పిచ్చిలో చంద్రబాబు ఉన్నట్టు అనిపించింది

ఎవరిని కించపరచాలన్న ఉద్దేశంతో సమాజంలో జరుగుతున్న పరిణామాలను నోరు విప్పకపోతే తప్పు చేసిన వారమైతామని చెబుతున్న

మాజీమంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి



**కడప వైఎస్ఆర్ జిల్లా ఆగస్టు 20 ప్రజా జ్యోతి** ఎవరిని కించపరచాలన్న ఉద్దేశంతో కాదు సమాజంలో జరుగుతున్న పరిణామాలను నోరు విప్పకపోతే తప్పు చేసిన వారమైతామని చెబుతున్న పి 4 పిచ్చిలో చంద్రబాబు ఉన్నట్టు అనిపించింది నేల విడిచి సాము చేస్తున్నట్లు ఉంది.జగన్ పాలనలో అభివృద్ధి లేదు అన్నారు మా ప్రభుత్వంలో అభివృద్ధికి 1000 కోట్లు నిధులు ఇచ్చామన్నారు అభివృద్ధి ఏం జరిగిందనేది నా ఇంటి ముందు ఉండే రోడ్డునుమైదుకూరు సర్వయపల్లి రోడ్డు చూస్తే అర్థమవుతుంది అభివృద్ధి ఎక్కడ జరుగుతుంది నిధులు ఎక్కడికి పోతున్నాయి పేరుకే చెబుతున్నరా అన్నది తెలియాలి ప్రభుత్వం వచ్చి దాదాపు సంవత్సరము నాలుగు నెలలు అవుతున్న ఒక్క ఇంటి నిర్మాణం చేపట్టిన దాఖలాలు లేవు అధికారులను అడిగితే వచ్చే మార్చినాటికీ మంజూరవుతాయని చెబుతున్నారని ప్రజలు అంటున్నారు చేనేత కార్మికులు మగ్గాల ద్వారా వస్త్రాలు నేసి ఆప్కో కు ఇచ్చే పనిచేయడం లేదు వాటంటమ్ వ్యాలీ ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్,స్ వాట్సప్ గవర్నెన్స్ లను ప్రభుత్వం తీసుకొచ్చింది వాట్సాప్ గవర్నెన్స్ అంటే ఒక్క రూపాయి లంచం లేకుండా పనిచేయడం..అమలుకు నోచుకోనప్పుడు దానివల్ల ప్రయోజనం ఉండదు నాకు తెలిసిన ఒక వ్యక్తి తాసిల్దార్ ఆఫీస్ కి వెళ్తే లక్ష యాభై వేల రూపాయలు లంచం అడిగితే అడ్వాన్సా కొంత ఇచ్చాడు రియల్ టైం గవర్నెన్స్ అంటే ఇంటిదగ్గర బల్బు పోతే అది పోయిందని చెప్పడం అని ఒక ఐఏఎస్ అధికారి అంటున్నాడుగిరిజన ప్రాంతాల్లో పారాసిటమల్ మాత్ర లేక చనిపోయిన పరిస్థితి. పారాసిటమాల్ మాత్ర ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని నీ హిందూ పేపర్ చెప్పకనే చెప్పింది.ఈ విషయం పై ప్రభుత్వానికి లేఖ రాశా మెయిల్ చేశా స్పందన లేదుఆరోగ్యశాఖ మంత్రి గిరిజన ప్రాంతాల్లో తొంగి చూసిన పరిస్థితి కూడా లేదు.కడప జిల్లా కస్తూరిబా స్కూల్లో 44 ఉద్యోగాలు పడ్డాయి.. ఎమ్మెల్యేలు అడగండి ఎమ్మెల్యేలు అడిగి మీరు రండి అని నోటిఫికేషన్ లో లేదు.. కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది.నవంబర్ 1 నుండి ఇప్పటివరకు వారికి జీతాలు రాలేదు మంత్రిగారి సంతకం పెడితేనే జీతాలు వస్తాయని అధికారులు చెబుతున్నారట.టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి 10 మార్లు అధికారులకు చెప్పిన చేయలేదు ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టాలన్న కారణంతో నిలుపుదల చేశారు నోటిఫికేషన్ లోనే ఎమ్మెల్యేల కాళ్లు పట్టుకోవాలి సంతకాలు పెట్టాలని ఇవ్వండి 44 మంది అవుట్సోర్స్ ఉద్యోగుల సమస్యపై సీఎంకు లేక రాశాను స్పందన లేదు.. వారిని కోర్టుకు వెళ్ళమని చెప్పాను.శెట్టి వారి పల్లి, ఎల్లంపల్లి ,చిన్నయ్య గారి పల్లి లో బోగస్ పెన్షన్లు కొనసాగించి నిజమైన వారి పెన్షన్లు రద్దు చేశారంటున్నారు.ప్రభుత్వం వచ్చినప్పుడు ఒకటి కూడా కొత్త పెన్షన్ మంజూరు కాలేదు.ప్రభుత్వం కనీస పథకాలను అమలు చేయాలి.పెన్షన్లు 44 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యపై ధర్నా చేద్దామనుకున్నాను ఒక ఊరిలో పెన్షన్ ఇవ్వడానికి వచ్చి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు.. నాడు జగన్ కూడా అదే చేశారు గ్రీవెన్స్ సెల్ లో ఒక సమస్య కూడా పరిష్కారం కావడం లేదు.అసలైన వికలాంగుల పెన్షన్లు తీసేసి అనర్హుల పెన్షన్లు కొనసాగిస్తున్నారు అన్న విషయం చెబుతున్నారు పెన్షన్లు కొనసాగించేందుకు బ్రోకర్లు కూడా ఉన్నారు ఎమ్మెల్యే లది తప్పా ప్రభుత్వాన్ని ఇది తప్పా ఓట్లు వేసిన ప్రజలది తప్పా ఆలోచించుకోవాలి ఓట్లు వేసిన పాపానికి ప్రజలు రోజు ఎందుకు ఏడవాలి.నా ఇంటి వద్ద ఇలా ఉంటే నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంటుందని నేను అనుకుంటాను గత పాలకుల పాలనకు నేటి పాలకుల పాలనకు తేడా లేదు నా దృష్టిలో డాబాలు రోడ్డు వెంబడి ఉంటాయి వాటిని కూల్చారని చూశాను కచ్చా సాధింపు మంచి పద్ధతి కాదు.చంద్రబాబు పేరు రావాలని పోలవరం నుంచి బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టారుచంద్రబాబు రాజోలు నుండి నీరు ఇస్తానని 3000 కోట్ల విలువ చేసే హామీలు ఇచ్చారు రాజోలుకి ఇచ్చే 1000 కోట్లు లేనప్పుడు 80 వేల కోట్ల బనకచర్ల ఎలా పూర్తి చేస్తారు ప్రజలకు అవసరమైన పనులు ఏమీ జరగడం లేదు అలగనూరు ప్రాజెక్టు గురించి ఒప్పుకుంటాము కానీ ముందు రాజోలి గురించి ఎందుకు ఆలోచించలేదు పోలవరం బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుంది రిజర్వాయర్లలో నీళ్లు పెడితే సరిపోదు ఆయకట్టు అభివృద్ధి చెందాలిరిజర్వాయర్లు నిండితే మీ ప్రాంతంలో చెరువులకు నీటిని నింపుతామని జీవో ఇవ్వండివైసిపి లో చలామణి అయిన నేతలు నేడు అధికార పార్టీలో చేర్చుకోవడం మంచి పద్ధతి కాదుఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు ఫ్యాక్స్ మిషన్ పెట్టి ఫిర్యాదులను పరిష్కారం అయ్యేలా చూడాలినేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు.. మంచి పనులు చేస్తేనే ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యాను.

# నూతన బార్ పాలసీకి మరియు కల్లు గీత కార్మికుల బార్ కు సంబందించి నోటిఫికేషన్ విడుదల



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 20 ప్రజా జ్యోతి** నూతన బార్ పాలసీకి సంబందించిన కల్లు గీత కార్మికుల బార్ కు సంబందించి గజట్ ను ఈ రోజు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సయిజ్ అధికారి అన్నమయ్య జిల్లా మధుసూదన్ గారు,అన్నమయ్య జిల్లా ప్రొహిబిషన్ ఎక్సయిజ్ అధికారి కార్యాలయంలో విడుదల చేయడం జరిగినది. జిల్లా కు కేటాయించిన ఒక బార్ ఈడిగ ఉప కులమునకు కేటాయించారు. ఈ బార్ కొత్తకోటకు కేటాయించబడినది. ఇందుకు గాను సదరు కులమునకు చెంది 21 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 5 లక్షలు దారావత్ చెల్లించాలి, ఈ నెల 29 వ తారీకు సాయంత్రం 5.00 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలి.తదుపరి 30.08.2025 న జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో బార్ కేటాయింపుజరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సయిస్ సూపరింటెండెంట్ జోగేంద్ర, గురుప్రసాద్ లు పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజా సంఘాల డిమాండ్



**రాయచోటి ఆగస్టు 20 ప్రజా జ్యోతి** రాయచోటి విలేకరి వల్లెపు శ్రీరాములపై దాడి చేసి గాయపరిచిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నమయ్య జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. విలేకరి వల్లెపు శ్రీరాములు పై గత శుక్రవారం జరిగిన దాడికి వ్యతిరేకంగా రాయచోటి పట్టణం బోస్ నగర్ లోని విద్యావంతుల వేదిక కార్యాలయంలో బుధవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్ మాట్లాడుతూ సుండుపల్లె మండలం రాచమానపల్లెకు చెందిన వల్లెపు శ్రీరాములు ఎంతోకాలంగా అనుభవంలో ఉన్న భూమిలో మామిడి చెట్లు నాటుకుంటుండగా ఆ భూమిపై హక్కు లేని వైసిపి నాయకుడు ఆనంద రెడ్డి తన అనుచరులను శ్రీరాములు పైకి పంపించి కట్టలు రాళ్లతో దాడులు చేయించాడని తీవ్రంగా గాయపడిన విలేఖరి ఆసుపత్రి పాలయ్యాడని ఇది సరైన పద్ధతి కాదని సమస్య ఏదైనాప్పటికీ శాంతియుత మార్గాలలో సమస్యను పరిష్కరించుకోవాలి కానీ దాడులతో పరిష్కారం కాదని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీరాములు ఒక జర్నలిస్టుని తెలిసి కూడా అతనిపై శారీరిక హింసకు పాల్పడటం క్షమించ రాణి నేరమని జరిగిన సంఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నేరస్తులను అదుపులోకి తీసుకోవాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన పత్రికా రంగంలో పనిచేసే విలేకరులపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నప్పటికీ ఈ రకమైన దాడులకు పాల్పడటం ఆగడం లేదని విద్యావంతుల వేదిక నాయకుడు జీవానందం అన్నారు. విలేకరులైన మేధావులైన డాక్టర్లైన ప్రజాస్వామ్యవాదైనా బలహీనవర్గాలంటే కొంతమందికి చిన్న చూపుగా ఉందని వారు ఎక్కడున్నా దాడులకు గురి కావడం బాధితులుగా మారిపోవడం జరుగుతోందని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని లేనిచో ప్రజాస్వామ్యానికి విలువ లేదని రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు టి రమేష్, ఏపీ వడ్డెర విద్యావంతులు వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మారుతి శంకర్ రజక సంఘం శ్రీనివాసులు విద్యావంతుల వేదిక చిన్నప్ప అన్నారు.

## సారథ్యం" ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శ్రీకాకుళం జిల్లా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు..







**పాతపట్నం ఆగస్టు 20 ప్రజా జ్యోతి న్యూస్** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ కి అపూర్వ స్వాగతం నడుమ ఉదయం చాయ్ పే చర్చ స్థానిక శ్రీకాకుళం వాసులతో గాంధీ స్మృతి వనం లో చర్చ వేదిక జరిపి, కోడిరామమూర్తి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పిస్తూ, శ్రీకాకుళంలో 7రోడ్ల జంక్షన్ నుండి మొదలైన ర్యాలీ సూర్యామహల్ జంక్షన్ మీదుగా అరసవిల్లి జంక్షన్ లో ఉన్న సన్ రైజ్ కన్వెన్షన్ వరకు సాగింది. తదుపరి జిల్లా విస్తృతసాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం, విస్తరణ, కార్యకర్తల కృషి గురించి విస్తృతంగా మాట్లాడి, బీజేపీ సిద్ధాంతాలు ప్రజల్లో మరింత బలంగా ప్రతిష్టించేందుకు అందరూ ఏకతాటిపై కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు , బీజేపీ నాయకులు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం పురోగమిస్తుందని, రాష్ట్ర అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ నాయకత్వంలో బిజెపి మరింత పుంజుకుంటుదని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తే రానున్న ఎలక్షన్ లో తప్పకుండ అర్హులున్న ప్రతినాయకుడు పోటీచెయ్యాలని మాట్లాడారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తరువాత మీడియా సమావేశం నిర్వహించి, కదానిలయం సందర్శించి, పద్మశ్రీ యడ్ల గోపాలం కి సన్మానం చేసి, మాధవ్ తో మేధో మధనం అనే కార్యక్రమం నిర్వహించి అనేక విషయాలు మేధావులు నుండి అడిగి, ఈ జిల్లా లో ఉన్న ప్రధాన సమస్యలు పైన చర్చించారు. ఈ కార్యక్రమం లో సంఘటనా మంత్రి మధుకర్ జీ , జోనల్ ఇంచార్జ్ తపన చౌదరి, రాష్ట్ర కార్యదర్శిలు రెడ్డి పావని, కే.సురేంద్ర మోహన్,రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు ,నేషనల్ కౌన్సిల్ మెంబెర్, ఈ కార్యక్రమ జోనల్ ఇంచార్జ్ పైడి వేణుగోపాలం, జిల్లా ఇంచార్జ్ విజయనంద రెడ్డి ,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అట్టాడ రవి బాబ్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సవ్వాన ఉమామహేశ్వరి,మాజీ జిల్లా అధ్యక్షులు బిర్లింగి ఉమామహేశ్వరరావు, పూర్వ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ చల్లా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేడాడ సూరపు నాయుడు, పార్టీ పెద్దలు, నాయకులు మరియు శ్రీకాకుళం అన్ని నియోజకవర్గాల నుండి వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు..

# పాలకొల్లు లో ఘనంగా జరిగిన రాజీవ్ గాంధీ 81 వ జన్మదిన వేడుకలు.





పాల్గొన్న యస్ పి సి ఒ ఐ యల్ ఫార్మర్ చైర్మన్ కే.బీ.ఆర్ నాయుడు.

**పాలకొల్లు, ఆగస్టు 20** దివంగత భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81 వ జన్మదిన వేడుకలను బుధవారం పాలకొల్లులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు 2024 ఎన్నికలలో నర్సాపురం పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలిచిన స్టేట్ ఫార్మ్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఫార్మర్ చైర్మన్ కే.బీ.ఆర్ నాయుడు హాజరయ్యారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా అత్యుత్తమ సేవలను అందించారని కొనియాడారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా ప్రధాని రాజీవ్ కు దక్కుతుందన్నారు. మహిళకు ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కల్పించి, మహిళ రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత అంటే ఏమిటో రుజువు చేశారని అన్నారు. అదేవిధంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళుతున్నారని అన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. అనంతరం పాలకొల్లు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, పాలకొల్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కొర్ర గింజల హరికరణ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోదావరి నది పరివాహక లోతట్టు వరద ముంపునకు గురి అయ్యే గిరిజన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికా బి. రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 43 అడుగులకు చేరుకున్నందున మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున ఎగవ కురుస్తున్న వర్షాలకు గోదావరి క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నందున, గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐ టి డి పి ఓ రాహుల్ అన్నారు. అత్యవసరమైతేతప్ప బయటికి రావద్దని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లు తున్నాయని అన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదివే గిరిజన విద్యార్థినీ విద్యార్థులు పొంగుతున్న వాగులు, చెక్ డ్యాముల వద్దకు వెళ్లకుండా చూడాలని అన్నారు.

## ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ :** ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా.. ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం రేవంత్ రెడ్డి శంకు స్థాపన చేశారు. శంకుస్థాపనకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని, 39 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నుంచి 62 శాతం ఆదాయం వస్తుందని తెలియజేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇబ్బందులు ఉండకూడదనే అన్ని సదుపాయాలతో ఆఫీసులు నిర్మిస్తున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి (2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకు)కి కి సంబంధించి లాటరీ పద్దతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎక్సైజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**పెద్దపల్లి :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సురేష్ గౌడ్, సయ్యద్ మసరత్, బొంకూరి అవినాష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అలాగే 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించారని, యువత రాజకీయంగా ఎదగాలని పంచాయతీ సంస్కరణ చేసి ఎంతో మేలు చేశారన్నారు. భారతదేశం హక్కుగా మీద నిలిచిందని అలాగే ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబమన్నారు. రానున్న రోజుల్లో రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకపోతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు నూగి ల్ల మల్లయ్య, భూత గడ్డ సంపత్, తూముల సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాగాల శ్రీకాంత్, నెత్తెట్ల కుమార్ యాదవ్, తాడూరి శ్రీమాన్, ఫణింద్ర భూపతి, తిర్రి శ్రీనివాస్ గౌడ్, నదీమ్, మానుపాటి రవి, కాజా, సాయి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ చోట చెప్పులు లైన్లో పెడితే మరోచోట ఆధార్ కార్డులు ఇంకో చోట పట్టాదార్ పాస్‌బుక్కులు ఉంచుతున్నారని.. ఎండలేదు, వాన లేదు, తెలంగాణలో ఏ మూలకు పోయినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయని తెలిపారు. కోడికూయక ముందే రైతన్న ఎరువుల దుకాణం ముందు క్యూ కడుతున్నాడని తెలిపారు. ఒక్క బస్తా కోసం పడిగాపులు గాస్తున్నాడని పేర్కొన్నారు. పదేళ్లలో ఎన్నడన్నా చూసినమా ఇంతటి దైన్యం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో మళ్లీ "ఆనాటి రోజులు" తెచ్చింది అసమర్థ రేవంత్ సర్కారు అని మండిపడ్డారు. ముందుచూపు కరువై, అన్నదాతను అరిగోసలు పెడుతోందని విమర్శించారు.

## కృష్ణమ్మ పరవళ్లతో కళకళలాడుతున్న నాగార్జున సాగర్

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా భారీ వర్షాల కారణంగా ఓవైపు ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నా.. మరోవైపు జలాశయాలు మాత్రం జలకళను సంతరించుకుంటున్నాయి. నాగార్జన సాగర్ కూడా నీటితో నిండిపోయింది. శ్రీశైలం జలాశయం నుంచి వచ్చిన నీటి ప్రవాహంతో నాగార్జున సాగర్‌కు భారీగా నీరు వచ్చి చేసింది. దీంతో సాగర్ కృష్ణమ్మ పరవళ్లతో కళకళలాడుతుంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు మొత్తం 26 గేట్లను దాదాపు 10 అడుగుల పైకి ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఇలా జరిగడం కూడా సాగర్ చరిత్రలో తొలిసారి కావడం విశేషం. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రమాదం పెరుగుతుండటంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరిగిపోతుంది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ఇప్పటికే 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థ్యం 312,0450 టిఎంసిలు కాగా.. ప్రస్తుతం 274,8580 టిఎంసిలుగా ఉంది.

## కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి :** కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com